జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 3 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



### రేపు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో

## పిడుగుల వర్షం

- బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం
- పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

**అమరావతి**

బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం కారణంగా నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో బుధవారం అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. అదేవిధంగా కృష్ణా, ఎన్టీఆర్,గుంటూరు, బాపట్ల,పల్నాడు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం సాయంత్రం 5 గంటల నాటికి తిరుపతి జిల్లా మల్లంలో 53.5 మిమీ, తడలో 50.7 మిమీ, చిత్తమూరులో 50.2మిమీ, పూలతోటలో 33.5మిమీ వర్షపాతం నమోదైందని తెలిపింది.

### ప్రభుత్వ భవనాలపై పెద్ద ఎత్తున

# సౌర విద్యుత్ ఉత్పత్తి

- ఫెర్రో అల్లాయ్స్‌కు మరో ఏడాది ప్రోత్సాహకాలు పొడిగింపు
- తద్వారా ప్రభుత్వంపై రూ.1,053 కోట్ల భారం
- ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు
- విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి**

ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది పాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కీలకమైన పరిశ్రమలుగా వీటిని గుర్తించి మరో ఏడాదిపాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తున్నట్టు సీఎం ప్రకటించారు. తద్వారా ప్రభుత్వంపై రూ.1,053 కోట్ల భారం పడనుంది. మంగళవారం సచివాలయంలో విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, పీఎం కుసుమ్, ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ పథకం, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వ్యయం తగ్గింపు తదితర అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకించి విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలను 2029 నాటికి - మిగతా3లో



## పీఎంవో.. ఇక సేవాతీర్థ్

- 'సేవా తీర్థ్'... ప్రధానమంత్రి కార్యాలయం పేరు మారింది!
- ప్రధాని కార్యాలయ నూతన కాంప్లెక్స్‌కు 'సేవా తీర్థ్'గా నామకరణం
- దేశవ్యాప్తంగా రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'గా మారుస్తున్న కేంద్రం
- వలసవాద గుర్తులను తొలగించే ప్రక్రియలో భాగంగా ఈ మార్పులు
- ఇప్పటికే రాజ్‌పథ్‌ను కర్తవ్యపథ్‌గా, పీఎం నివాసాన్ని లోక్‌కల్యాణ్ మార్గ్‌గా మార్పు
- ప్రజలకు సేవ అందించడమే ప్రభుత్వ లక్ష్యమనే సందేశం



## ఇక హైవేలపై జర్నీ సేఫ్..!

- ఎన్‌హెచ్‌ఏఐ, రిలయన్స్ జియో మధ్య కీలక ఒప్పందం..!
- వంటి ప్రమాదకర ప్రాంతాల సమాచారం ఇకపై నేరుగా మొబైల్‌కు పంపనున్నారు
- మొత్తం వ్యవస్థ జియో ప్రస్తుత 4జీ, 5జీ టెలికాం ఫెసిలిటీపై ఆధారపడి నడుస్తుంది
- ప్రయాణికులు ఎస్ఎంఎస్, వాట్సాప్, హై ప్రయారిటీ కాల్స్ ద్వారా ముందస్తు హెచ్చరికలు

### స్నేహపూర్వక పెట్టుబడులకు

# ఏపీ సరైన గమ్యస్థానం



- ప్రపంచ పెట్టుబడిదారులతో కలిసి పని చేసేందుకు ఏపీ సిద్ధం
- ముంబయిలో జరిగిన 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్‌లో మంత్రి కందుల దుర్గేష్
- చలనచిత్ర నిర్మాణం, పర్యాటక రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను, కల్పించే ప్రోత్సాహకాలు

**అమరావతి**

ప్రపంచ పెట్టుబడిదారులతో కలిసి పని చేసేందుకు ఏపీ సిద్ధంగా ఉందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. స్నేహపూర్వక పెట్టుబడులకు ఏపీ సరైన గమ్యస్థానం అని పేర్కొన్నారు. ముంబయిలో జరిగిన 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్‌లో మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి చలనచిత్ర పరిశ్రమను, పర్యాటకాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట దిశానిర్దేశం చేశారు. చలనచిత్ర నిర్మాణం, పర్యాటక రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను, కల్పించే - మిగతా3లో



## 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం

- 9న లోక్‌సభలో డిబేట్!
- తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్
- చర్చకు ప్రభుత్వం విముఖం కాదు
- కాలపరిమితిని నిర్దేశించాలనుకోవడం మాత్రం తగదు

### పార్టీ బలోపేతమే

# లక్ష్యం



- టీడీపీ ఎంపీపీలకు శిక్షణ పూర్తి
- మంగళగిరిలో టీడీపీ ఎంపీపీల రెండ్రోజుల శిక్షణ విజయవంతం
- సూపర్ సిక్స్, సోషల్ మీడియా వినియోగంపై నేతలకు అవగాహన
- సోమిరెడ్డి, కూన రవికుమార్ తదితర సీనియర్ నేతల శిక్షణ
- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడంపై ప్రత్యేక సెషన్

**అమరావతి**

తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఎంపీపీల శిక్షణా తరగతులు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరిగింది. శిక్షణలో భాగంగా రెండో రోజు పలు కీలక అంశాలపై పార్టీ సీనియర్ నేతలు ఎంపీపీలకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల అమలు, - మిగతా3లో

## ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారు!

- నెల రోజుల ఉత్కంఠకు తెర
- ఇమ్రాన్ ఖాన్ మృతి చెందారన్న వదంతులకు తెర
- రావల్పిండి జైల్లో సోదరి ఉజ్మా ఖాన్‌తో ఇమ్రాన్ భేటీకి అనుమతి
- 25 రోజులుగా కనిపించకపోవడంతో పెరిగిన అనుమానాలు
- ఆయన జనాదరణకు భయపడే ప్రభుత్వం ఒంటరిని చేసిందని పార్టీ ఆరోపణ



### ధాన్యం రైతుల

# సమస్యలకు చెక్

- అందుబాటులోకి 1967 హెల్ప్‌లైన్: మంత్రి నాదెండ్ల
- ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్
- రైతుల కోసం 1967 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ ప్రారంభం
- ఈ ఖరీఫ్ సీజన్‌లో 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రైతుల ఖాతాల్లోకి రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు మంత్రి వెల్లడి



**అమరావతి**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విజయవాడ కానూరులోని పౌరసరఫరాల భవనంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌తో పాటు, '1967' టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం ఆయన కంట్రోల్ రూమ్ పనితీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని వెల్లడించారు. ఇందుకుగాను రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు - మిగతా3లో

# ప్రభుత్వ భవనాలపై పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ఉత్పత్తి


-మొదటిపేజీ తరువాయి

9.20 శాతం నుంచి గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాలు కుదుర్చుకోవాలని సీఎం సూచించారు. పీఎం కుసుమ్ సహా ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పీఎం కుసుమ్ ప్రాజెక్టు కింద 4,792 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు 483కు పైగా ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి 150 మెగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా విద్యుత్ పొదుపు చేసేలా ఉపకరణాలు వినియోగించేందుకు అవగాహనా కార్యక్రమాల్ని చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన సంస్థలు ఐస్(ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ) పాలసీ ద్వారా 60 రోజుల్లోనే తమ కార్యాచరణను ప్రారంభించేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి అనుమతులు జారీ చేయాలని సీఎం స్పష్టం చేశారు. తద్వారా విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ ఓ న్యూ ఎనర్జీ హబ్‌గా మారాలని వ్యాఖ్యానించారు. ఈ రంగంలో వినూత్న ఆవిష్కరణలు రావాల్సి ఉందని అన్నారు. అలాగే విద్యుత్ సంస్థలు రుణ సమీకరణలో వడ్డీ భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. విద్యుత్ కొనుగోళ్లలోనూ వ్యయం తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో యూనిట్‌కు 20 పైసల చొప్పున కొనుగోలు వ్యయం తగ్గించినట్టు సీఎస్ కె.విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈపీఎంఎస్ విధానంతో నిరంతరం పర్యవేక్షణ ద్వారా రూ.400 నుంచి 500 కోట్ల మేర పొదుపు



చేయగలిగామని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాల ద్వారా కొనుగోలు వ్యయం తగ్గుతుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలకు, వాణిజ్యం, గృహ అవసరాలు, వ్యవసాయ రంగానికి జరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషించాలని.. డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పీఎం కుసుమ్ కింద దేవాదాయ, జలవనరుల శాఖలకు చెందిన భూముల్లో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. వినియోగదారులే విద్యుత్ ఉత్పత్తి చేయటం ద్వారా తాము వినియోగించుకున్న అనంతరం మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం ఆర్జించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే సోలార్ రూఫ్ టాప్ పథకం కింద సౌర ప్యానెల్లు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. బీసీ వినియోగదారుకు 3 కిలోవాట్ల వరకూ రూ.20 వేల సబ్సిడీ అమలు చేసేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. చేనేతలకు ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కూడా అమలు చేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మూలధన రాయితీ, జీఎస్టీ మినహాయింపు సహా 9 అంశాలకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. రాష్ట్రంలోని రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను జెన్‌కో ఇరిగేషన్ అధికారులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల వద్ద పీఎస్పీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి సాధ్యం అవుతుందని అన్నారు. ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులను ఈవీలుగా మార్చాలని సీఎం సూచించారు. త్వరలోనే వెయ్యి ఈవీ బస్సుల్ని కొనుగోలు చేయాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. గత పాలకులు విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చేశారని ముఖ్యమంత్రి సమీక్షలో ప్రస్తావించారు. పీపీఏల రద్దు నిర్ణయంతో రూ.9 వేల కోట్ల మేర భారం ప్రజలపై పడిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె.విజయానంద్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కమ్ సీఎండీలు హాజరయ్యారు.

# వైకుంఠ దర్శనానికి 24 లక్షల మంది దరఖాస్తులు



**తిరుమల :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు కొలువైన తిరుమలలో డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకూ వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ద్వార దర్శనాలకు సంబంధించిన టోకెన్లను ఈ డిప్ ద్వారా కేటాయిస్తున్నారు. మొదటి మూడు రోజుల టోకెన్లను ఈ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ డిప్ రిజిస్ట్రేషన్ కోసం భారీ స్పందన వచ్చింది. ఏకంగా 24 లక్షల మంది వైకుంఠ ద్వార దర్శనాలకు నమోదు చేసుకున్నారు. తిరుమల వైకుంఠ ద్వార దర్శనాల కోసం భారీగా డిమాండ్ వచ్చింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని డిసెంబర్ 30వ తేదీ నుంచి పది రోజుల పాటు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలను కల్పిస్తున్న సంగతి తెలిసిందే. అయితే భక్తుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని మొదటి మూడు రోజులకు సంబంధించిన వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లను తిరుమల తిరుపతి దేవస్థానం ఈ డిప్ ద్వారా కేటాయించనుంది. ఇందుకోసం రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించగా.. ఈ-డిప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువు సోమవారం సాయంత్రంతో ముగిసింది. డిసెంబర్ 30,31, జనవరి ఒకటో తేదీకి సంబంధించి మొత్తం లక్షా 80 వేల వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు అందుబాటులో ఉన్నాయి. అయితే1.80 లక్షల టోకెన్ల కోసం ఏకంగా 24 లక్షల మందికిపైగా భక్తులు ఈ-డిప్ ద్వారా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ విషయాన్ని టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30 వైకుంఠ ఏకాదశి పర్వదినం కావటం.. ఆ మరుసటి రోజైన డిసెంబర్ 31 ద్వాదశి, జనవరి 1 నూతన సంవత్సరం కావటంతో భక్తులు భారీగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మూడు రోజులకు గానూ 9.6 లక్షల రిజిస్ట్రేషన్ల ద్వారా 24,05,237 మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనాల కోసం తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు టీటీడీ తెలిపింది. ఈ డిప్ లాటరీని డిసెంబరు 2న తీయనున్నారు. ఇందులో ఎంపికైన భక్తులకు టీటీడీ టోకెన్లు కేటాయించనుంది.మొదటి మూడు రోజుల తర్వాత మిగిలిన ఏడు రోజులు శ్రీవారి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. అలాగే 300 రూపాయల దర్శనం టోకెన్లు రోజుకు 15 వేల చొప్పున జారీ చేయనున్నారు. శ్రీవాణి టికెట్లను కూడా రోజుకు వేయి చొప్పున కేటాయిస్తారు. డిసెంబర్ ఐదో తేదీన వీటిని ప్రత్యేకంగా టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అలాగే తిరుపతి స్థానికులకు కూడా శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల అవకాశం కల్పిస్తున్నారు. జనవరి 6, 7,8వ తేదీలలో ఆఖరి మూడు రోజులు రోజుకు 5వేల టోకెన్లు చొప్పున స్థానికులకు కేటాయిస్తారు. ఈ టికెట్లను డిసెంబర్ 10న విడుదల చేస్తారు. వైకుంఠ ద్వారా దర్శనాల నేపథ్యంలో ప్రోటాకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది.మరోవైపు తిరుమల తరహాలోనే టీటీడీ పరిధిలోని ఇతర ఆలయాలలోనూ భక్తులకు నిత్యాన్నదానం అమలు చేయనున్నారు. భక్తులకు అన్నప్రసాదాలను రుచిగా, శుచిగా, నాణ్యంగా అందించాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం అధికారులతో సమీక్షించిన టీటీడీ ఈవో.. పలు అంశాలపై చర్చించారు. టీటీడీ ఆలయాలలో అన్నప్రసాదాల పంపిణీ నేపథ్యంలో.. అన్నప్రసాదాల తయారు చేసే పోటు సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని అధికారులకు సూచించారు. టీటీడీ ఆలయాలలో ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న అన్నప్రసాదాల వివరాలతో రోజువారీ నివేదిక రూపొందించాలన్నారు. టీటీడీలోఅన్య మతస్తులు ఉంటే వారిని గుర్తించాలని.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై నివేదిక తయారు చేయాలని టీటీడీ ఈవో అధికారులను ఆదేశించారు.

# వైసీపీలోనే ఉంటామంటున్న ఎమ్మెల్సీలు

**విజయవాడ :** వైసీపీ 2024 ఎన్నికల్లో చెలరేగిన పరాజయం తర్వాత, పార్టీలో అసంతృప్తి మొదలైంది. ఈ ఆరుగురు ఎమ్మెల్సీలు 2024-2025 మధ్య కాలంలోనే తమ రాజీనామాలు సమర్పించారు. పార్టీ నిర్వహణలో అసంతృప్తి, వ్యక్తిగత కారణాలు, కూటమి వైపు మొగ్గు చూపడం వంటి కారణాలతో వారు రాజీనా ఇచ్చారు. చైర్మన్ మోషేన్ రాజు ఈ రాజీనామాలను ఆమోదించలేదు. తమ రాజీనామాలు ఆమోదించడం లేదని.. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హైకోర్టుకు వెళ్లారు. నవంబర్ 26న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చైర్మన్ మోషేన్ రాజుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. జయమంగళ వెంకటరమణ రాజీనామా చేసి ఏడాది గడుస్తున్నా నిర్ణయం తీసుకోకపోవడం అక్రమం, ఏకపక్షపాతం, ప్రక్రియల దుర్వినియోగం గా హైకోర్టు భావించింది. మండలి చైర్మన్‌కు 4 వారాల్లోపు విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాలని సూచించింది.ఈ ఆదేశాలతో ఆరుగురు ఎమ్మెల్సీలు సోమవారం విజయవాడలోని మండలి కార్యాలయంలో చైర్మన్‌ను కలిశారు. వారు వ్యక్తిగతంగా హాజరై, రాజీనామాలు ఆమోదించాలన్నారు. చైర్మన్ మోషేన్ రాజు హైకోర్టు ఆదేశాల ప్రకారం 4 వారాల్లోపు విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాలి. ఈ ఆరుగురు ఎమ్మెల్సీలు ఇప్పటికి కూటమి పార్టీల్లో చేరిపోయారు. పోతుల సునీత, జకియా ఖానం బీజేపీలో చేరారు. జయమంగళ వెంకటరమణ జనసేన పార్టీలో చేరారు. మర్రి రాజశేఖర్, కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ చక్రవర్తి టీడీపీలో చేరారు. వీరి రాజీనామాలు ఆమోదిస్తే.. ఆరు స్థానాలు ఖాళీ అవుతాయి. వాటికి ఉపఎన్నికలు వస్తే వైసీపీ ఒక్క చోట కూడా గెలిచే అవకాశం లేదు. సభలో బలం లేదనందున అన్ని సీట్లు మళ్లీ కూటమి గెలిచే అవకాశం ఉంది. అందుకే వైసీపీకి చెందిన శాసనమండలి చైర్మన్ మోషన్ రాజు ఆమోదించేదుకు ఆలస్యం చేస్తున్నట్లుగా టీడీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

**ఆ ఇద్దరు యూ టర్న్**

రాజీనామాలు చేసిన ఆరుగురు వైసీపీ ఎమ్మెల్సీల్లో ఇద్దరు వెనక్కి తగ్గుతున్న సూచనలు కనిపిస్తున్నారు. మండలి చైర్మన్ గా కూడా ఉన్న జకియా ఖానం తన రాజీనామ లేఖను ఉపసంహరించుకున్నట్లు శాసన మండలి చైర్మెన్ మోషేన్ రాజుకు చెప్పారు. రాజీనామాపై విచారణకు వచ్చిన ఆమె విచారణలో రాజీనామా ఉపసంహరమ లేఖ రాసి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. 13 -5-2025 న ఎమ్మెల్సీ పదవికి రాజీనామ చేశారు జకియా ఖానం. పునరాలోచనకు చైర్మెన్ మోషేన్ రాజు సమయం ఇవ్వడంతో తాను పునరాలోచన చేసుకున్నానని రాజీనామా లేఖ ఉపసంహరించుకున్నానని చైర్మెన్ మోషేన్ రాజుకు లేఖ ఇచ్చారు. జకియాఖానం నిర్ణయాన్ని ఆమోదిస్తూ ఆమె రాజీనామా లేఖను తిరస్కరించారు. మరో ఎమ్మెల్సీ పోతుల సునీత విచారణకు హాజరు కాలేదు. పోతుల సునిత విచారణ హాజరు కాకపోవడంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గతంలో టీడీపీలో ఉండే ఆమె.. తర్వాత వైసీపీలో చేరారు. వైసీపీలో పోటీకి అవకాశం రాలేదు. ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. వైసీపీలో ఉన్నప్పుడు చంద్రబాబు కుటుంబంపై అనుచితంగా మాట్లాడటంతో నారా లోకేష్ ఆమెపై పరువు నష్టం కేసులు వేశారు. టీడీపీ అధికారంలోకి రావడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. కానీ టీడీపీలో చేర్చుకోలేదు. దాంతో బీజేపీలో చేరారు. జకియా ఖానం కూడా టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదట్లో నారా లోకేష్ ను కలిశారు. కానీ ఆమెను చేర్చుకునే విషయంలో కడప జిల్లా నేతలు అంగీకరించకపోవడంతో పట్టించుకోలేదు. దాంతో ఆమె బీజేపీలో చేరారు. జకియా ఖానం, పోతుల సునీత ఇద్దరూ బీజేపీలో చేరారు. జకియా ఖానం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికై, మొదటి ముస్లిం మహిళగా డిప్యూటీ చైర్మన్ పదవిని పొందారు. 2024 అక్టోబర్‌లో తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో విపీ బ్రేక్ దర్శన టికెట్లను బ్లాక్‌మార్కెట్ చేసిన ఆరోపణలతో వచ్చాయి. ఈ కేసులో ఆమె, పీఆర్వో కృష్ణ తేజ, మరొకరి మీద కేసు నమోదైంది. బీజేపీలో చేరిన తర్వాత, ఆమె ప్రధానమంత్రి మోదీ పాలిటిక్స్‌ను ప్రశంసించారు. మోదీ ముస్లిం మహిళలకు సమానత్వం, పేదలకు న్యాయం చేశారు. ఆయన తండ్రి పాత్ర పోషిస్తున్నారు అని చెప్పారు. ఇప్పుడు అనూహ్యంగా ఆమె రాజీనామాపై వెనక్కి తగ్గడంతో వైసీపీలోనే కొనసాగేందుకు నిర్ణయం తీసుకున్నారని అనుకోవచ్చు. జకియా ఖానం ఎమ్మెల్సీగా పదవి కాలం వచ్చే ఏడాది జూలై వరకే ఉంది. అంటే మరో ఏడు నెలలు మాత్రమే ఉంది. ఇప్పుడు రాజీనామా ఆమోదించిన కేంద్ర ఎన్నికల సంఘం..ఉపఎన్నిక నిర్వహించే అవకాశం లేదు. ఏడాది కిందటే రాజీనామా చేసినపుడు ఆమోదించి ఉంటే మిగతా పదవి కాలం వరకూ ఎన్నిక నిర్వహించేవారు. ఇప్పుడా అవకాశం లేదు. అయితే పోతుల సునీత పదవీ కాలం మాత్రం 2029 వరకూ ఉంది. ఆమె రాజీనామా ఆమోదిస్తే వచ్చే ఉపఎన్నికలో మళ్లీ ఆమెకే చాన్స్ ఇస్తారో లేదోక్లారిటీ లేకపోవడంతో విచారణకు హాజరు కాలేదని తెలుస్తోంది.

## పార్టీ బలోపేతమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కార్యకర్తలకు పార్టీ అందిస్తున్న బీమా, సాధికారత, సోషల్ మీడియా, టెక్నాలజీ, 'మై టీడీపీ' యాప్ వినియోగం వంటి అంశాలపై ఎమ్మెల్యేలు కూన రవికుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాధవి రెడ్డి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తదితరులు అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెషన్‌లో వైసీపీ చేసే తప్పుడు ప్రచారాలను ఎలా తిప్పికొట్టాలనే అంశంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న మండల స్థాయి నాయకులకు వివరించారు. ఈ శిక్షణా తరగతుల్లో మంత్రులు, మాజీ మంత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, పలువురు సీనియర్ నేతలు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ.. క్యాడర్ నుంచి నాయకులుగా ఎదిగేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారి విశ్వసనీయతను పొందాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సాహంతో పనిచేసి, పార్టీ సుదీర్ఘకాలం అధికారంలో ఉండేలా చూడటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

## స్నేహపూర్వక పెట్టుబడులకు ఏపీ సరైన గమ్యస్థానం

-మొదటిపేజీ తరువాయి

ప్రోత్సాహకాలు, రాయితీలపై ఇన్వెస్టర్లకు స్పష్టత. ప్రపంచ పెట్టుబడిదారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, పెట్టుబడులకు ఆహ్వానం పలికిన మంత్రి దుర్గేష్. రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత , ఫిల్మ్ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. తీర ప్రాంతాల నుండి సినీ కారిడార్ల వరకు సంబంధించిన అన్ని రంగాలలో భారతదేశ పర్యాటక, సృజనాత్మక ఆర్థికవ్యవస్థలో కొత్త మార్గాన్ని నిర్దేశించిన ఈ సమ్మిట్ లో ప్రపంచ పెట్టుబడిదారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, పెట్టుబడిదారులకు స్నేహపూర్వక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా చలనచిత్ర నిర్మాణం, పర్యాటక రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను, కల్పించే ప్రోత్సాహకాలు, రాయితీలపై ఇన్వెస్టర్లకు స్పష్టతనిచ్చారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌న్2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే స్వర్ణాంధ్ర విజన్ ః2047 ను పంచుకున్నారు. ఈ ప్రణాళికలో కీలకమైన సజనాత్మక ఆర్థిక వ్యవస్థ,డీప్ టెక్నాలజీల పాత్రను వివరించారు. ఏపీ టూరిజం కొత్త పాలసీ 2024%-%29 ద్వారా ఇన్వెస్టర్లకు అందించే ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రత్యేకంగా అక్కడికి వచ్చిన ఇన్వెస్టర్లతో భేటీ అయి వివరించారు. రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత , ఫిల్మ్ టూరిజం సర్క్యూట్‌లను అభివద్ధి చేయడానికి విశాఖపట్నం, తిరుపతి, గండికోట, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, అరకు లోయలను యాంకర్ హబ్‌లుగా గుర్తించి అభివద్ధి చేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను వివరించారు.యానిమేషన్, గేమింగ్, వీఎఫ్ఎక్స్ రంగాలలో గ్లోబల్ లీడర్‌గా ఎదగడానికి, ఏఐ, ఎక్స్ ఆర్ టెక్నాలజీలు మరియు క్లౌడ్ మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టి ఆంధ్రప్రదేశ్‌ను సజనాత్మక పరిశ్రమల కోసం 'ఆంధ్ర వ్యాలీ'గా మారుస్తామని ప్రకటించారు. అదే విధంగా సినిమా షూటింగ్‌ల కోసం అనుమతులను సులభతరం చేసే లక్ష్యంతో కొత్త 'సమగ్ర కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీ' ని త్వరలో తీసుకురానున్నామని, ఈ క్రమంలో సినిమా రంగ అభివద్ధికి పెట్టుబడులు పెట్టి సహకరించాలని కోరారు. రెండో రోజు సమ్మిట్ లో భాగంగా కూ, బుక్ మై షో ప్రతినిధులు అనిల్ మఖిజా, చిరాగ్ సరైయా, 91 ఫిల్మ్ స్టూడియోస్ వ్యవస్థాపకులు నవీన్ చంద్ర, గగన్ విహార్ స్పేస్ సిటీ మరియు స్పేస్ ఎగ్జిబిషన్ ఫౌండర్ శ్రీకాంత్ కోడెబోయిన, యూఎస్ఏ కు చెందిన బ్లూ ఐ సాఫ్ట్ కార్ప్ మరియు బీఈఎస్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో, డెల్లా రిసార్ట్స్, డెల్లా అడ్వెంచర్ పార్క్ (ఎంఓయూ భాగస్వామి) ఫౌండర్ జిమ్మి మిస్త్రీ, ఐలైన్ స్టూడియోస్ డైరెక్టర్ డి. రాకేష్ లతో మంత్రి కందుల దుర్గేష్, ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి చర్చించారు. అదే విధంగా సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవి కొట్టార్కర్ సినిమా రంగానికి సంబంధించిన పలు ప్రతిపాదనలు మంత్రి దుర్గేష్ దష్టికి తీసుకువచ్చారు. ఇరువురూ సుదీర్ఘంగా సినిమా రంగం అభివద్ధిపై చర్చించారు.అనంతరం త్వరలోనే విజయవాడ వచ్చి కలుస్తామని తెలుపగా మంత్రి దుర్గేష్ ఆయనను ఆహ్వానించారు. రెండు రోజుల సమ్మిట్ లో పలువురు ప్రతినిధులు ఏపీలో స్టూడియోల నిర్మాణం చేపట్టాలని ఆసక్తి చూపారని, ప్రత్యేకించి వైజాగ్ లో డిజిటల్ స్టూడియో ల ఏర్పాటుకు యోచిస్తున్నట్లు తెలిపారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ సినిమా రంగ ఇండస్ట్రీ అభివద్ధి చెందుతుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు రోజుల ముంబయి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్న మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి బయలుదేరారు.

## ధాన్యం రైతుల సమస్యలకు చెక్..

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. ధాన్యం విక్రయ ప్రక్రియలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసేందుకే ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చామన్నారు. రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్, టోకెన్ల జారీలో జాప్యం, తూకంలో సమస్యలు, రవాణా, గోనె సంచుల కొరత వంటి ఏ సమస్య ఉన్నా 1967 నంబర్‌కు కాల్ చేయవచ్చని మంత్రి సూచించారు. ఈ హెల్ప్‌లైన్ సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుంది. ఫిర్యాదు చేసే సమయంలో రైతులు తమ ఆధార్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్, టోకెన్ నంబర్, గ్రామ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, పరిష్కారం అయ్యేవరకు అధికారులు ఫాలోఅప్ చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, అడ్మిన్ మేనేజర్ జి. శిరీష, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ గూటికి విడుదల రజనీ...



**గుంటూరు :** చిలుకలూరిపేట వైసీపీ ఇంచార్జ్, మాజీ మంత్రి విడదల రజనీ వైసీపీకి గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఒకటి, రెండు రోజుల్లో దీనిపై అధికారిక ప్రకటన చేస్తారని అంటున్నారు. అయితే ఆమె ఏ పార్టీలో చేరుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతంలో హడావుడి చేసే ఆమె ఇటీవల రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. విడదల రజనీ గత ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి యాభై వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అక్కడ అయితే గెలవడం కష్టమని 2019లో తాను పోటీ చేసి గెలిచిన చిలుకలూరిపేట నియోజకవర్గానికే మళ్లీ వచ్చారు. అక్కడ ఏడాదిగా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ ఇటీవల పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి .. గుంటూరు జిల్లాలో ఇంచార్జులను మార్చాని నిర్ణయించుకున్నారు. రేపల్లెలో పార్టీ నేతలు ఎవరూ బలంగా లేకపోవడం, సామాజిక సమీకరణాలతో విడదల రజనీని అక్కడ పని చేసుకోవాలని సూచించారు. విడుదల రజనీ భర్త కాపు సామాజికవర్గం, ఆమె ముదిరాజ్ వర్గానికి చెందిన వారు. ఈ కారణంగా రేపల్లెలో అయితే సామాజికపరంగా కలసి వస్తుందని అక్కడకు వెళ్లి పని చేసుకోవాలని సూచించారు. రేపల్లె వైసీపీ నేత మోపిదేవి వెంకటరమణారావు టీడీపీలో చేరిపోయారు. రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా వదులుకున్నారు. ఆయన మళ్లీ వైసీపీలోకి వచ్చే అవకాశం లేదు. అలాగే గత ఎన్నికల్లో వైసీపీ త రపున పోటీ చేసిన మాజీ మంత్రి ఈపూరి సీతారావమ్మ కుమారుడు ఈపూరి గణేష్ సమర్థంగా పని చేయడం లేదని ఆయన వల్ల కాదని వైసీపీ అధినాయకత్వం క్లారిటీకి వచ్చింది. అందుకే మార్చాలని నిర్ణయించుకుంది. కానీ టీడీపీకి కంచుకోట లాంటి రేపల్లే నియోజవకర్గానికి వెళ్లి తాను మరోసారి రాజకీయంగా బలవడానికి సిద్ధంగా లేనని విడదల రజనీ చెబుతున్నట్లుగా తెలుస్తోంది. చిలుకలూరిపేట నియోజకవర్గంలోనే ఇంచార్జ్ గా కొనసాగిస్తే తాను పార్టీలో ఉంటానని మరోసారి మార్చాలని అనుకుంటే తాను పార్టీ మారిపోతానని ఆమె పార్టీ ముఖ్యులకు సంకేతాలు పంపారు. అయితే పార్టీ నుంచి ఆమెకు ఇంకా సానుకూల స్పందన లేదు. అందుకే ఆమె పార్టీ మారిపోతారన్న లీకులు వస్తున్నాయని చెబుతున్నారు. ఒక వేళ జగన్.. మనసు మార్చుకుని చిలుకలూరిపేట ఇంచార్జ్ గానే కొనసాగాలని ఆఫర్ ఇస్తే.. విడదల రజనీ పార్టీ మారే అవకాశాలు లేవని చెబుతున్నారు. జనసేన, బీజేపీతో .. విడదల రజనీ వర్గీయులు ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లుగా తెలుస్తోంది.

# కమ్యూనిస్ట్ యువకుడు పెంచలయ్య హత్యకు నిరసనగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీలు



**డిసెంబర్ 02 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** జోరువాన లోనూ నెల్లూరు నగరం తో పాటు జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల రోడ్లమీదకు కమ్యూనిస్ట్ లుగంజాయి మాఫియాను అరికట్టాలి పెంచలయ్య ను హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలి అంటూ నినాదాలుపెంచలయ్య ను అన్యాయంగా హత్య చేసిన గంజాయి బ్యాచ్,ఈ హత్యతో కమ్యూనిస్ట్ ల్లో కట్టలు తెంచుకున్న ఆగ్రహం..ఇటీవల నెల్లూరు నగరం కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డు RTD కాలని లో కమ్యూనిస్ట్ యువకుడు,సామాజివేత్త పెంచలయ్య అనే యువకుడిని గంజాయి మాఫియా అరవ కామాక్షి ఆమె బ్యాచ్ అత్యంత కిరాతకంగా నరికి చంపిన సంగతి తెలిసిందే,దీనికి వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ ఈ రోజు నెల్లూరు జిల్లా బంద్ కు పిలుపునిచ్చింది,దీనిలో భాగంగా నెల్లూరు నగరం తో పాటు జిల్లా వ్యాప్తంగా కమ్యూనిస్ట్ లు రోడ్లపైకి వచ్చి తమ నిరసన ను తెలియ చేస్తున్నారు...నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద పెద్ద సంఖ్యలో చేరిన కమ్యూనిస్ట్ లు గంజాయి మాఫియాను అరికట్టాలి పెంచలయ్య ను హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలి అనే నినాదాలతో తమ నిరసన తెలియచేశారు.

# ఉరవకొండలో రెండవ రోజు మంత్రి పయ్యావుల కేశవ్ "ప్రజాదర్బార్"

- : నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి
- : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



**అనంతపురం, డిసెంబర్ 02 :(ప్రజాజ్యోతి ప్రతినిధి) :** - ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి కార్యాలయంలో వరుసగా రెండవరోజు రాష్ట్ర ఆర్థిక % ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఉరవకొండ నియోజకవర్గం, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలపై మంత్రి అర్జీలను స్వీకరించారు.- ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాటాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. తమ కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివన్నారు. ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి తాను మొదటి కూలీగా పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించడం జరిగిందని, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ అయిన మున్సిపల్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి : సి ఐ టీ యు

## పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలి



**ప్రజా జ్యోతి న్యూస్ డోన్ :** మున్సిపల్ కార్మికులు ఆప్కాస్ ద్వారా రిటైర్మెంట్ అయినవారి పిల్లలకు. ఉద్యోగాలు ఇవ్వాలని,పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్,గ్రాట్యూటీ చెల్లించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి,టి.శివరాం లు కోరారు.మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు చైర్మన్ సప్తశైల రాజేష్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ వారితో కార్మికుల సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికులు ప్రజలకు చేస్తున్న సేవలు ముఖ్యంగా ప్రజారోగ్యం పర్యావరణం పట్టణాల పరిశుభ్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పాటుపడుతున్నారని వీరికి ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని,ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న ఆశ,అంగన్వాడి కార్మికులకు అమలు చేస్తున్న విధంగా పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని,అదేవిధంగా కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని,గత 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 ఏళ్ల సర్వీస్ ఉంటే 75000 అదనపు సంవత్సరాలకు ఒక్కో ఏడాదికి 2000 రూపాయలు అదనం,ఎక్స్గ్రేషియా 5 లక్షల నుండ 7 లక్షలకు పెంచాలని,దహన సంస్కారాలకు 15 వేల రూపాయల నుండి 20వేల రూపాయలకు పెంచుతూ జీవోలు ఇప్పించాలని,సమ్మె కాలపు జీతం తదితర సమస్యలు పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదని వెంటనే అమలు చేయించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన చైర్మన్ కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని త్వరితగతిన పరిష్కారం కావడానికి తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎల్లయ్య,కుల్లాయప్ప, హైమారావు,వెంకటలక్ష్మి,సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6న మండల సర్వసభ్య సమావేశం.



**రుద్రవరం డిసెంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :** ఈనెల 6వ తేదీన రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 6వ తేదీ ఉదయం 10:30 నిమిషాలకు ఎంపీపీ మబ్బు బాల స్వామి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందన్నారు. కావున మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్య దర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

# జమ్మలబండలో మాల మహానాడు కీలక సమావేశం





**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 2 :** అనంతపురం మరియు సత్య సాయి జిల్లాల మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ మండలం జమ్మలబండ గ్రామంలో మాల మహానాడు ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మడకశిర, ఆగళి, అమరాపురం, రోళ్ల మండల కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు హాజరై భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. సమాజ అభివృద్ధి, సంఘ బలపరిచే చర్యలు, రాజకీయ సమన్వయం వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లే దిశగా నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా 7 నియోజకవర్గ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం ఈ సమావేశానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు సుగామంచి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చియేడు రాము, అనంతపురం నగర అధ్యక్షుడు మాల సత్యనారాయణ, మడకశిర నియోజకవర్గ అధ్యక్షుడు %దీ=% పాండు రంగా మూర్తి, మేవా సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షుడు %జ%. తిప్పేస్వామి, రాళ్లపల్లి సర్పంచ్ %ాణ% లక్ష్మి నారాయణ, మడకశిర నియోజకవర్గం %ాజ% సెల్ టీడీపీ ప్రధాన కార్యదర్శి నంజుందేశ్వర, మాల మహానాడు గుడిబండ మండలం ప్రధాన కార్యదర్శి గోవిందరాజు జమ్మలబండ తదితరులు పాల్గొన్నారు. సమావేశం ముగింపులో నాయకులు మాట్లాడుతూ, మాల మహానాడు భవిష్యత్ కార్యాచరణకు స్పష్టమైన రూపకల్పన లభించిందని, నియోజకవర్గం మరియు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి సమాజ సమస్యల పరిష్కారం కోసం సమగ్రంగా పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా

## ఆత్మకూరులోని పలు ప్రాంతాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సుడిగాలి పర్యటన



**డిసెంబర్ 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):** ఆత్మకూరు పట్టణంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, స్థానిక నేతలతో కలిసి పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలు, ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటున్న మంత్రి. స్వయంగా తమ ఇంటి వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుని, వెంటనే పరిష్కారానికి ఆదేశాలివ్వడం పట్ల, సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు. దిత్వా తుఫాను వర్షాలకు దెబ్బతిన్న రహదారులు, డ్రైన్లను పరిశీలించిన మంత్రి ఆనం. స్థానిక వార్డుల్లో ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను ఆలకించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా కల్పిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.


# విద్యార్థులకు స్వెట్టర్స్, ఇతర సామాగ్రి పంపిణి

## సాకారం అందించిన సంగిశెట్టి బ్రదర్స్



**ప్రజాజ్యోతి న్యూస్ డోన్ :** నంద్యాల జిల్లా బేతంచెర్ల పట్టణంలో గల అన్నపూర్ణ చిన్న పిల్లల అనాధ శరణాలయం నందు అనాధ పిల్లలకు చలికాలం సందర్బంగా డోన్ స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు మంగళవారం నాడు స్వెట్టర్స్, టవల్స్, రోజువారి వస్తువుల కిట్లు, పళ్లు అందించారు. హైదరాబాద్ లో ఉండే ప్యాపిలి మండలం గార్లదిన్నె వాసులు, స్ఫూర్తి శ్రేయోభిలాషులు సంగిశెట్టి వెంకటరమణ సాగర్, సంగిశెట్టి రాఘవేంద్ర సాగర్ వారి తండ్రి స్వర్గీయ సంగిశెట్టి లక్ష్మయ్య వారి జ్ఞాపకార్థం ఆశ్రమంలోని అనాధ పిల్లలకు ఈ సాయం అందించారని అందుకు స్ఫూర్తి సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు, శరణాలయం పిల్లలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, భాస్కర్, వాల్మీకి సురేష్, కొరియోగ్రాఫర్ చరణ్, శరణాలయం నిర్వాహకులు బ్లడ్ శ్రీను, బేతంచెర్ల గాజుల సురేష్, కరెంట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తలుపులేని మరుట్ల 2 విద్యుత్ కార్యాలయం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** కూడేరు మండలం మరుట్ల 2 లో విద్యుత్ కార్యాలయం లో కనీస వసతులు కూడా లేవు అని స్థానిక రైతులు వాపోతున్నారు.కనీసం ఒక ఫోన్ సౌకర్యం కూడా లేదు కనీసం విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్లు ఎలా విధులు నిర్వహిస్తున్నారో అని స్థానిక రైతుల ఆవేదన చెందుతున్నారు.మరియు వెలుగునిచ్చే సబ్ స్టేషన్ కార్యాలయం కి వెలుగులు లేకపోవడం ఏమిటి అని స్థానిక రైతులు కరెంట్ సరఫరా సమయం ను కనుక్కొనేందుకు వెళ్లగా పాములు బెడద ఎక్కువగా ఉంటుందని స్థానిక రైతులు ఆపరేటర్లు ఆవేదన చెందుతున్నారు.మరియు కనీసం కార్యాలయం కు కనీసం తలుపులు, కిటికీ లు కూడా ధ్వంసం అయ్యాయి.మేము విధులు ఎలా నిర్వహించాలో దిక్కు తెలియలేదు అని వాపోతున్నారు.మాకు ఏమైనా ప్రమాదం జరిగితే మా కుటుంబాలు రోడ్డున పడాల్సివస్తుందని ఆపరేటర్లు వాపోతున్నారు.కనీసం మరమ్మత్తులు కోసం స్థానిక రైతులు తో చందాలు వసూలు చేయాల్సి వస్తుందని విద్యుత్ ఆపరేటర్లు వాపోతున్నారు కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ కార్యాలయం కు మరమ్మత్తులు చేయాలని వేడుకుంటున్నారు.

# డిసెంబర్ 18న నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీర్మానం

## ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా.



**డిసెంబర్ 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**నెల్లూరు నగర కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి పై ఇటీవల అవిశ్వాస తీర్మానానికి టీడీపీ కార్పొరేటర్లు జిల్లా కలెక్టర్ కు వినతి సమర్పించిన విషయం తెలిసిందే,దీనికి సంబంధించి అవిశ్వాస తీర్మానానికి ఈ నెల 18వ తేదీన కౌన్సిల్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు..మొత్తం 54 మంది కార్పొరేటర్లలో తెదేపాకి 42 మంది మద్దతు పలికారు. దీంతో కొత్త మేయర్ను ఎన్నుకోవాలని కార్పొరేటర్లు ఇటీవల అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అవిశ్వాస తీర్మానం తేదీని ప్రకటించారు. నెల్లూరులోని 54 డివిజన్లలో వైకాపా కార్పొరేటర్లు గెలిచారు. వారిలో 40 మందికిపైగా కార్పొరేటర్లు తెదేపాలో చేరిన విషయం తెలిసిందే.

## 10 లక్షలు ఎన్ ఓ సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్ళ గడ్డ డిసెంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ళ టౌన్ కు చెందిన గాజుల రిజ్వాన్ అనే యువకునికి రెండు కిడ్నీలు చెడిపోవడంతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను కలిసి, హాస్పిటల్ నిమిత్తం ఆర్థిక సహాయం కోరడం జరిగింది. విషయం తెలుసుకున్న అఖిలప్రియ సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడి 10 లక్షల - ఎన్ ఓ సి - చెక్కును ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంజూరు చేపించడం జరిగింది.బాధిత ,కుటుంబ సభ్యులు టిడిపి నాయకుడు ఫిదా సీఎం చంద్రబాబు నాయుడు కు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రైవేటు స్కూలు మరియు కళాశాలల విద్యార్థుల బస్సుల తనిఖీ





**ఆళ్లగడ్డ డిసెంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :** జిల్లా రవాణా శాఖ అధికారి శివారెడ్డి ఆదేశాల మేరకు ప్రైవేట్ స్కూల్స్ కళాశాలల విద్యార్థుల కోసం వెళ్లే బస్సుల భద్రత చర్యలపై తనిఖీ చేసేందుకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి రవిశంకర్ నాయక్ మంగళవారం నాడు ఆళ్లగడ్డ టౌన్ లోని టిబి రోడ్డు లో ఉన్న మార్కెట్ యార్డ్ లోని ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రైవేట్ స్కూల్స్ కళాశాలల బస్సులు మరియు దొర్నిపాడు ఎర్రగుంట్ల బస్సులను తనిఖీ చేయడం జరిగింది. డ్రైవర్లను క్లీనర్లను కూడా సమావేశ పరచడం జరిగింది.ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి రవిశంకర్ మాట్లాడుతూ ప్రతి వాహనానికి అత్యవసర ద్వారం వద్ద ఎటువంటి అడ్డంకులు ఉండకూడదని , హ్యాండ్ బ్రేక్ సాధారణ బ్రేక్ లలో ఏవైనా లోపాలు ఉంటే సరిచేసుకోవాలని సూచిస్తూ బస్సులలో అప్పర్ ఇండికేటర్ లైట్స్ ఉండాలని సూచిస్తూ డ్రైవర్ విధినిర్వహణలో తాగి డ్రైవ్ చేయడం గాని డ్రైవింగ్ లో సెల్ ఫోన్ తో మాట్లాడుతూ బస్సు నడపడం చేయకూడదని డ్రైవర్లకు తెలుపుతూ ఎవరైనా అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది ప్రతి బస్సులోనూ డ్రైవర్తోపాటు క్లీనర్ తప్పనిసరి అని తెలపడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తు కోసం భద్రత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ డ్రైవింగ్ హెవీ లైసెన్స్ కలిగి ఉండాలని కూడా సూచించడం జరిగింది.

## బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి ని అకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**గోపవరం డిసెంబరు 2 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఈ రోజు బద్వేల్ లో ని ప్రభుత్వ వైద్యశాలను గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ సుధ గారు.ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధ అక్కడి ప్రజలతో,రోగులతో మాట్లాడుతూ అక్కడ అందుతున్న సేవలను గురించి ఆరా తీయడం జరిగింది.జనరల్ వార్డు, ఓ.పి నీ,రిజిస్టర్ ను పరిశీలించడం జరిగింది తర్వాత ప్రత్యేకంగా డయాలసిస్ యూనిట్ ను పరిశీలించి అక్కడ అందుతున్న డయాలసిస్ సేవలు గురించి చర్చించడం జరిగింది అనంతరం డాక్టర్స్ తో మాట్లాడుతూ వచ్చే ప్రజల పట్ల ఆప్యాయంగా పలకరిస్తూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రాజ గోపాల్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయికృష్ణ, జిల్లా కార్యదర్శి నాగేశ్వర్ రావు, బి.కోడూరు మండల ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి,మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు సునీల్, కౌన్సిలర్ మౌలాలి పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

## నీటిపారుదల సలహా మండలి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిలప్రియ




**ఆళ్లగడ్డ డిసెంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :** నంద్యాల లోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ ప్రజలకు తెలుగు గంగ, కేసీ కెనాల్ ఆయకట్టు రైతులందరికీ ఏప్రిల్ 15వ తారీకు వరకు నీటిని అందించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ కు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది.ఆళ్లగడ్డ తాలూకా రైతులకు గత ప్రభుత్వంలో కూడా నీరు అందక చాలా ఇబ్బందులకు గురయ్యారు, ఇప్పుడు ప్రతి ఒక్క రైతుకు చివరి ఆయకట్టు వరకు నీరు అందేలాగా చూసుకుంటామని రైతులందరికీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భరోసా ఇవ్వడం జరిగింది.

## పదవ తరగతి మాడల్ ప్రశ్నపత్రాలు విడుదల : యూటీఎఫ్



**ప్రజా జ్యోతి న్యూస్ డోన్ :** డోన్ డివిజన్ ఆధ్వర్యంలో యూటీఎఫ్ డోన్ మండల అధ్యక్షులు సుదర్శన్ అధ్యక్షతన సభ ఏర్పాటు చేయడం జరిగినది. కార్యక్రమంలో యూటీఎఫ్ నంద్యాల జిల్లా గౌరవాధ్యక్షులు సుబ్బారాయుడు ,డోన్ మండల అధ్యక్షులు సుదర్శన్ మాట్లాడుతూ యూటీఎఫ్ రాష్ట్ర నాయకత్వం ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా సబ్జెక్ట్ నిపుణులతో తయారుచేసి రాష్ట్రం లోని పదవ తరగతి విద్యార్థులకు అత్యంత సులువుగా మార్కులు సాధించే విధంగా ఈ మోడల్ పేపర్స్ ను తయారు చేయడం జరుగుతుందని, కావున మన డోన్ డివిజన్ లోని అన్ని పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఈ యూటీఎఫ్ మాదిరి ప్రశ్నపత్రాలు చేరే విధంగా ప్రతి యూటీఎఫ్ నాయకులు కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు.ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యూటీఎఫ్ తయారు చేసిన ప్రశ్నాపత్రాల నుంచే ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయని కావున మన ఈ పుస్తకం అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు చేరాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ పూర్వ నంద్యాల జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్ ఎస్.బాబు,యూటీఎఫ్ సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్,డోన్ మండల గౌరవాధ్యక్షులు మద్దిలేటి,సహాధ్యక్షులు రామాంజి నాయక్,ఆర్థిక కార్యదర్శి మధు,ప్యాపలి మండల అధ్యక్షులు రమేష్ నాయుడు,సాలయ్య,ప్రసాద్, సంజీవరాయుడు ,గోపాల్, అమీర్, శ్రీనివాసరెడ్డి,చంద్రమోహన్,బాలరంగారెడ్డి,విజయ్, నరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో కలిసి అభివృద్ధి పనుల పరిశీలన

### –కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి




**డిసెంబర్ 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 33వ డివిజన్ నేతాజీ నగర్ నందు 35లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ పనులను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలసి పరిశీలించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 33వ డివిజన్ అభివృద్ధికి 3.5 కోట్ల రూపాయల నిధులు కేటాయించాము. 33వ డివిజన్ లో అధికంగా పేద, సామాన్య ప్రజలు నివసించే ప్రాంతం, వారికి ఉపయోగపడే విధంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ నిర్మిస్తున్నాము, చిన్న ఫంక్షన్లకు, వారి అవసరాలకు ఈ భవన్ ఎంతో ఉపయోగపడుతుంది . కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నాము. కూటమి ప్రభుత్వం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి సహాయ సహకారాలతో ఎన్నడూ లేని విధంగా రూరల్ శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డి గారి సారథ్యంలో అభివృద్ధి జరుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు, యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారు నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తునందుకు నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన నా ప్రత్యేక ధన్యవాదాలు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జు మ న్నెం పెంచలనాయుడు, జలదంకి సుధాకర్, 33వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు కరణం హాజరత్ నాయుడు,టిడిపి నాయకులు మేఘనాథ్ సింగ్, తుమ్మల శ్రీనివాసులు నాయుడు, కటారి వెంకటరమణయ్య, అస్లాం, అశోక్, మెట్టు క్రాంతి, రమణయ్య నాయుడు, వెంకటరత్నం, శామ్యూల్ నాని, ఆనంద్, రాజేష్ చౌదరి, చిన్న, మౌలాలి, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రెస్ మీట్ కామెంట్స్.




**ఆళ్లగడ్డ డిసెంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :** నంద్యాలలో జరిగినటువంటి నీటిపారుదల సలహా మండలి సమావేశంలో నంద్యాల జిల్లాలోని ఎమ్మెల్యేలు రైతులు డీసీ లు డబ్ల్యూ ఏ లు పాల్గొనడం జరిగింది.సంబంధిత శాఖల అధికారులకు రైతులకు ఎలా నీరు అందించాలని విషయాలపై ఎలాంటి అవగాహన లేకపోవడం వలన ఆళ్లగడ్డ తెలుగు గంగ, కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు అన్యాయం జరుగుతుందని ఈరోజు ఆళ్లగడ్డ రైతులు అడిగినటువంటి ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయారు, ఆళ్లగడ్డ కు నీళ్లు కావలి అంటే ఇంకా ఉన్నతాధికారులకు అడగాలంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చిన తెలుగు గంగ ఎస్ ఈ మరియు కేసీ కెనాల్ ఈ ఈ అయినటువంటి ప్రతాప్ ను వెంటనే ట్రాన్స్ఫర్ గాని సస్పెండ్ గాని చేయాలని, ఎస్ ఈ ఇలానే కొనసాగితే రైతులకు చాలా నష్టం కలుగుతుందని ఈ విషయంపై మంత్రి నారా లోకేష్ అన్న తో, ఇరిగేషన్ మంత్రితో మాట్లాడడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు రైతులందరికీ సకాలంలో వర్షాలు పడడం వలన, నీటిని అందించాలని అధికారులకు తెలపడం జరిగిందని, కానీ అధికారులు ఇలా నిర్లక్ష్యంగా మాట్లాడడం పద్ధతి కాదని, ఆళ్లగడ్డ రైతులకు నేను భరోసా ఇస్తున్నాను చివరి ఆయికట్టు వరకు నీటిని అందించి ప్రతి ఒక రైతుకు ఇబ్బంది జరగకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

## కమలాపురం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన కడప డిఎస్పి వెంకటేశ్వర్లు




**డిసెంబర్ 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాప్ రిపోర్టర్ :** కమలాపురం పోలీస్ స్టేషన్ కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు మంగళవారం తనిఖీ చేశారు. స్టేషన్ కు సంబంధించిన రికార్డ్స్ పరిశీలించి అనంతరం పెండింగ్లో ఉన్న కేసులో పురోగతి వివరాలను సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి కేసులు పెండింగ్లో ఉండకుండా చూడాలన్నారు సీఐ రోషన్ ఎస్సై విద్యాసాగర్ లు స్టేషన్ పరిధికి సంబంధించి కేసు వివరాలను డిఎస్పి కి తెలియజేశారు డీఎస్పీ సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్కే రోషన్ ఎస్సై విద్యాసాగర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీడి మామిడి నూతన వంగడాలను పరిశీలించిన కలెక్టర్



**బాపట్ల డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) :** జీడి మామిడిలో నూతన వంగడాల అభివృద్ధి రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ఈ దిశగా పరిశోధన కేంద్రం చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. మంగళవారం బాపట్ల జీడిమామిడి పరిశోధన కేంద్రాన్ని పరిశీలించిన ఆయన, అంటుమొక్కల ఉత్పత్తి నర్సరీను పరిశీలించి అక్కడి ప్రయోగాలు, పరికరాలు, ల్యాబ్ కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంథా తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రహరీ గోడ పరిస్థితిని కూడా ప్రత్యక్షంగా పరిశీలించారు. సిబ్బంది, కార్మికులతో మాట్లాడి వారి పనితీరును ప్రశంసించారు. జీడి మామిడిలో ఉత్పత్తి పెంచే నూతన వంగడాల పరిశోధనను విస్తరించాలని కలెక్టర్ సూచించారు. బాపట్లలో తయారయ్యే అంటుమొక్కలను శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అటవీ శాఖ కార్పొరేషన్‌కు పంపిణీ చేస్తున్నామని అధికారులు వివరించారు. ఒక్కొక్క మొక్కను రూ.50లకు విక్రయిస్తున్నట్లు కూడా కలెక్టర్‌కు తెలిపారు. ఇక్కడి పరిశోధనల ఫలాలను రాష్ట్రవ్యాప్తంగా రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలియజేశారు. కలెక్టర్ వెంట ఉద్యానవన సీనియర్ శాస్త్రవేత్త మరియు పరిశోధన కేంద్ర అధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

## విజయవాడలో బిజెపి కార్యాలయంలో జరుగు సమావేశానికి బయలుదేరిన గుంతకల్లు బిజెపి సీనియర్ నాయకులు



**గుంతకల్లు డిసెంబరు 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజక వర్గంలో బిజెపి పార్టీ బలోపే తం కోసం గత 25 సంవత్సరా లుగా పైగా పనిచేసిన గుంతకల్లు పట్టణానికి బిజెపి సీనియర్ నాయకులను విజయవాడ బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశానికి గుంతకల్లు బిజెపి సీనియర్ నాయకులు గుర్రం సూర్యనారా యణ, బి.రంగన్న నాయకులకు పిలుపు అందడంతో మంగళవారం వారు విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ఈ సమావేశంలో భారతదేశ మాజీ ఉపరాష్ట్రప తి ఎం.వెంకయ్యనాయుడు పాల్గొంటారని,ఈ సమావేశం లో గుంతకల్లు కు చెందిన బిజెపి సీనియర్ నాయకులకు గుంతకల్లు నియోజకవర్గానికి సంబంధించిన కీలక బాధ్యత లు వచ్చే అవకాశాలు ఉండవ చ్చును.

# సర్వ సృష్టికి ఆదిసంభూతుడైయున్నాడు.

## పోడూరు మండల యూపిఏ ఐక్య క్రిస్మస్ వేడుక.

## ముఖ్య అతిథులుగా మంత్రి నిమ్మల, మాజీ మంత్రి పితాని.




**పోడూరు డిసెంబర్ 2 ప్రజాజ్యోతి న్యూస్ :** ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వ సృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు.పోడూరు మండలం యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో డిసెంబరు మూడవ తారీఖున అనగా ఈరోజు బుధవారం రాత్రి ఐక్య క్రిస్మస్ వేడుక పోడూరు సంత మార్కెట్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా దేవుని నామ మహిమార్ధమై జరగనుందని పోడూరు మండలం యూపీఏ పాస్టర్ అసోసియేషన్ వారు తెలియజేశారు.ఈ ఐక్య క్రిస్మస్ వేడుకకు ముఖ్య అతిథులుగా కులమతాలకు,పార్టీలకు అతీతంగా ప్రజా శ్రేయస్య లక్ష్యంగా నిరంతరం కష్టపడి పనిచేసే ప్రజా నాయకులు అయినటువంటిపాలకొల్లు నియోజకవర్గ శాసనసభ్యులు,భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,మాజీ మంత్రి శాసనసభ హక్కుల కమిటీ చైర్మన్,స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ విచ్చేస్తున్నారని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఈ ఐక్య క్రిస్మస్ వేడుకలో క్రిస్టియన్ ఇంపాక్ట్ మినిస్ట్రీస్ దైవజనులు అంతర్జాతీయ ప్రసంగికులు బిసఫ్ డాక్టర్ వి స్టీవెన్ విశాఖపట్టణం నుంచి విచ్చేసి తమ అమూల్యమైన క్రిస్మస్ దైవ సందేశాన్ని అద్భుతమైన దేవుని వర్తమానాన్ని వినిపించనున్నారని తెలిపారు.సభ అధ్యక్షులుగా దైవజనులు రెవరెండ్ కె.ఎబినేజర్ వ్యవహరించనున్నారని,అతిథులను ఆహ్వానించే బాధ్యత రెవరెండ్ సిహెచ్ ఇశ్రాయేలు చూస్తారని పేర్కొన్నారు. ఈ క్రిస్మస్ వేడుకలో సుమదురమైన దేవుని పాటలను బిల్లీ బ్రదర్స్ మార్టేరు వారి సంగీతం సారథ్యంలో వినిపించనున్నారని,పోడూరు మండలంలోని అన్ని ఆలయాలనుంచి (చర్చిలు ) పెద్ద ఎత్తున విశ్వాసులు పాల్గొని క్యాండిల్ లైట్ సర్వీస్ ద్వారా దేవుని నామాన్ని మహిమ పరుస్తారని తెలిపారు.ఈ ఐక్య గ్రాండ్ క్రిస్మస్ వేడుకలో పాల్గొనే సంఘాల విశ్వాసులకు, ప్రజలకు ప్రేమ విందును ఏర్పాటు చేశామని అన్నారు.ఆ దేవదేవుని మహా కృప వల్ల కోవిడ్ తర్వాత బహిరంగ ప్రదేశంలో జరపబోయే ఈ ఐక్య క్రిస్మస్ వేడుకకు అనుకూలమైన వాతావరణాన్ని దేవుడు దయచేయాలని ప్రార్థిస్తున్నామని పోడూరు మండలం యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్,కార్యవర్గ సభ్యులు,సర్వ సభ్యులు తెలియజేశారు.అలాగే ఈ ఐక్య క్రిస్మస్ వేడుకను జరిగించుకోవడానికి అన్ని అనుమతులను ఇచ్చిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, సహకరించిన నాయకులకు తమ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ దైవజనులు అన్నారు కాగా పోడూరు మండలంలోని యూపీఏ పాస్టర్స్ అసోసియేషన్ వారు జరిగించబోతున్నటువంటి ఈ ఐక్య క్రిస్మస్ వేడుకకు చక్కటి అనుకూలమైన వర్షం లేని వాతావరణం దేవుడు దయచేయాలని స్థానిక ప్రజలు సంఘ విశ్వాసులు ప్రార్థించారు.

# ప్రొద్దుటూరు యువరత్నం-కడప వాల్ సాద్ ఇర్ఫాన్

**వరుసగా రెండోసారి నేషనల్‌కు ప్రొద్దుటూరు యువ క్రికెటర్ సాద్ ఇర్ఫాన్**

**స్టేట్ టోర్నమెంట్‌లో బెస్ట్ బ్యాట్స్‌మన్ అవార్డ్**

**నేషనల్ వైస్ కెప్టెన్ బాధ్యతలు దక్కించుకున్న అద్భుత ప్రతిభ**

**రాష్ట్ర టోర్నమెంట్లో 135 స్ట్రైక్ రేట్, 125 సగటుతో అన్ని మ్యాచుల్లోనూ తన సత్తాను చూపించాడు.**

**బౌలింగ్‌లో కూడా అదరగొట్టాడు: 4 వికెట్లు - 3.8 ఎకానమీతో ప్రత్యర్థులను కట్టడి చేయడంలో సఫలం అయ్యాడు.**

**ప్రొద్దుటూరు యువతకు ప్రేరణగా మారిన యువ క్రికెటర్**

**బి ఎస్ అకాడమీలో రోజుకు 8 గంటల కఠిన శిక్షణ - గౌతమ్ స్కూల్లో 8 తరగతి చదువుతున్నాడు సాద్ ఇర్ఫాన్.**

**రాజస్థాన్‌లో నేషనల్స్ - ఇంటర్నేషనల్ జట్టుకు పక్కా అర్హత చూపిస్తున్న 'ప్రొద్దుటూరు యువ రత్నం'**




**డిసెంబర్ 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నవంబర్ 29 నుండి 1 డిసెంబర్ వరకు గుంటూరులో జరిగిన రాష్ట్ర ఎస్ జి ఎఫ్ అండర్%-%14 అంతరజిల్లా క్రికెట్ పోటీల్లో ప్రొద్దుటూరుకు చెందిన యువ క్రికెటర్ సాద్ ఇర్ఫాన్ మరోసారి ఔరా అనిపించాడు. గౌతమ్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న సాద్ వరుసగా రెండోసారి నేషనల్ స్థాయి లో ఆడే అవకాశం సాధించడం గర్వకారణం. ఈసారి నేషనల్ టీమ్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు కూడా దక్కించుకున్నాడు.ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా దిగిన సాద్ ౧ టోర్నమెంట్లో 135 స్ట్రైక్ రేట్‌తో, 125 పరుగుల సగటుతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. చాలా మ్యాచ్ ల్లో నాట్ అవుట్గా నిలిచి టీంను విజయం వైపు నడిపించాడు. ఒకే ఒక్క మ్యాచ్‌లో%౩%% చివరి బంతిలో సిక్స్ కొట్టబోయి క్యాచ్ అవుట్ అయ్యాడు అంతే! "ఇతను రాణించగలడా?" అని సందేహం ఉన్న కొంత మందికి.. తన బ్యాట్ తో సమాధానం చెప్పిన యువ క్రికెటర్. బ్యాటింగ్‌తో పాటుగా బౌలింగ్‌లో కూడా దుమ్ము దులిపాడు. 4 వికెట్లు తీసి, ఓవర్‌కు 3.8 ఎకానమీ రేట్‌తో ప్రత్యర్థుల స్కోరును అడ్డుకున్నాడు. అతడి టెక్నికల్ గేమ్ రాహుల్ ద్రావిడ్, సంజయ్ మాంజ్రేకర్ ఆటను గుర్తు చేస్తుందని కోచింగ్ స్టాఫ్, నిర్వాహకులు, ప్రేక్షకులు ప్రశంసించారు. ఈ అద్భుత పెర్ఫమాన్స్ గుర్తింపుగా బెస్ట్ బ్యాట్స్‌మన్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు అందుకున్నాడు. ప్రొద్దుటూరులోని బి. ఎస్ అకాడమీకి చెందిన కోచ్‌లు సయ్యద్ అహ్మద్, సయ్యద్ నస్రు పర్యవేక్షణలో రోజుకు 8 గంటల కఠిన శిక్షణతో ముందుకు సాగుతున్నాడు సాద్. తండ్రి ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా, తల్లి మోనా అందిస్తున్న ప్రోత్సాహం అతడి అడుగులకు బలం ఇస్తోంది. రాబోయే నెల రాజస్థాన్‌లో జరుగనున్న నేషనల్స్‌లో కూడా ఈ కుర్రాడు రాణిస్తే ఎస్. జీ. ఎఫ్ ఇంటర్నేషనల్ ఆడే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అంతేకాదు%౩%% అతని చెల్లెలు సారా ఇర్ఫాన్ కూడా ఇటీవల కాలంలో జరిగిన స్కేటింగ్ పోటీల్లో జిల్లా స్థాయిలో 6 పతకాలు సాధించింది. స్టైలిష్ ప్లే స్టైల్, ఒత్తిడిలోనూ ఆత్మవిశ్వాసంతో కొనసాగించే తీరు, జట్టును ముందుండి నడిపే నాయకత్వ లక్షణాలు కలిగిన సాద్ ఇర్ఫాన్‌ను స్థానికులు ప్రొద్దుటూరు యువ రత్నం, "కడప వాల్" గా ప్రశంసిస్తున్నారు. క్రీడాభిమానులు సాద్ ఇర్ఫాన్ భవిష్యత్తు ఇంకా మరింత వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నారు. తన ఆటతో అంచలంచలుగా ఎదుగుతున్న సాద్ ఇర్ఫాన్ టీం ఇండియాలో ఆడి ప్రొద్దుటూరుకు మంచి పేరు తీసుకురావాలని అందరు కోరుకుంటున్నారు.

# సచివాలయం ను తనిఖీ చేసిన ఎంపీడీవో పుల్లయ్య




**ఏమ్మిగనూరు డిసెంబర్ 02 (ప్రజా జ్యోతి):** పొనకల దిన్నె గ్రామం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పులయ్య సచివాలయంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన సర్వీస్ అందించుటకు తగు సూచనలు జారీ చేయడమైనది. గ్రామ సచివాలయం సందర్శించి అటెండెన్స్, మూమెంట్ రిజిస్టర్స్ మరియు ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించడం జరిగింది. సచివాల ఉద్యోగులు అందరూ సమయపాలన తప్పక పాటించాలని, పెండింగ్లో ఉన్న పనులు, సర్వేలను త్వరగా పూర్తి చేయాలన్నారు.గ్రామంలో ఉన్న అంగన్వాడీ సెంటర్స్ 1,2 సందర్శించి పిల్లలకు, గర్భిణులకు మరియు బాలింతలకు ఇస్తున్న సేవలు గురించి అడిగి టైం లోపల వారికి అందించాలని, ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలని తెలియజేశాము.అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి ప్రతిరోజు 100% పిల్లలు సెంటర్ కు వచ్చేలా చూడాలని టీచర్స్ మరియు సెంటర్ సహాయకులను ఆదేశించడమైనది. గ్రామంలో ఉన్న ఎంపీపీ స్కూల్ ను సందర్శించి పిల్లలకు తరగతుల వారీ గా ఉన్న పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా బోధిస్తు వారి నైపుణ్యాలు పెంచే విధంగా చూడాలని ఉపాధ్యాయులతో చర్చించడమైనది. మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం నాణ్యతను పరిశీలించి, ఇటీవల ప్రభుత్వం ప్రతి విద్యార్థికి సగటు ఖర్చు వ్యయం ను పెంచినందున ఇంకా క్వాలిటీ పెంచుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా వంట తయారీ నిర్వాహకులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.పోనకల దిన్నె గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 100 కాంపోస్ట్ పిట్స్ మం జూరయ్యాయి. వాటిని త్వరగా పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను, ఉపాధి హామీ సిబ్బందినీ ఆదేశించడమైనది. గ్రామంలోని రైతులు ప్రజలు కూడా విరి విరిగా కాంపోస్టు పిట్స్ త్రవ్వుకోవాలని దానిద్వారా గ్రామంలోని రహదారులు పరిశుభ్రంగా మారుతాయని తెలపడం అయినది. ఈ కార్యక్రమంలో పొనకలదీన్నే పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, సచివాలయ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

# వేరుశనగ ఇతను పంపిణీలో కమలాపురం ఎమ్మెల్యే




**డిసెంబర్ 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి డిసెంబర్ 2కడప స్టాఫ్ రిపోర్టర్ :** 40%రాయితీతో అనిమేల రైతు భరోసా కేంద్రంలో వేరుశెనగ పంపిణిలో పాల్గొన్న ఏమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఘనంగా స్వాగతం పలికిన మొయిల్ల బాబులరెడ్డి భారీగా పాల్గొన్న రైతులు. స్థానిక 2875మంది రైతులకు 2694.8క్వింటాల్ల వేరుశెనగ లను పంపిణి. 120క్వింటల్ల మినుములను నాలుగు కేజీల చెప్పున ప్రతి రైతుకు ఉచితంగా పంపిణి చేసిన ఏమ్మెల్యే.ప్రధాన మంత్రి ఫసల్ భీమాను ప్రతీ రైతులు పంట భీమా కట్టి సద్వినియోగం చేసుకోవాలని తెలియ చేశారు.సర్వారాయ సాగర్ డ్యామ్ నుండి ప్రతీ యకరానికి నీరు అందించే విధంగా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. రైతులకు రసాయన ఎరువుల బదులు సేంద్రియ ఎరువుల ను వాడి వ్యవసాయ మెలుకువలను రైతులకు వివరించారు. అనంతరం వీరాపునాయుని పల్లి ప్రజా దర్బార్ లో పాల్గొని ప్రజల సస్యలను తక్షణమే పరిస్కరించిన ఏమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి.

# గ్రామసభలో పాల్గొని సూచనలు ఇస్తున్న తహసీల్దార్ ఎస్ ఎం ఫాజిల్




**పోడూరు, డిసెంబర్ 2,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో రీ సర్వే పూర్తి అయిన సందర్భంగా ఫైనల్ ఆర్ ఓ ఆర్ గ్రామసభ మంగళవారం జిన్నూరులో నిర్వహించారు ఈసందర్భంగా తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ పాల్గొని మాట్లాడుతూ 1279.46 ఎకరాలు జిరాయితీ భూమి ,198.01 ఎకరాలు ప్రభుత్వ భూమి రి సర్వే చేయడం జరిగిందన్నారు. పూర్వము 372 సర్వే నెంబర్లకు గాను రీసర్వే లో 2040 ఎల్ పి ఎం ఏర్పడి ఉన్న సర్వే విషయాలన్నీ రైతులకు వివరించారు.కార్యక్రమంలో సర్పంచ్ , తెదేపా నాయకులు తులసి రావు , డిప్యూ

# ఉపాధ్యాయులకు క్రికెట్, త్రో బాల్ ఎంపికపోటీలు.




**రుద్రవరం డిసెంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు క్రికెట్ మరియు త్రోబల్ ఎంపికపోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ వీర రాఘవయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూమండల స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు క్రికెట్, మరియు త్రోబల్ ఎంపిక పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీలలోక్రికెట్ కు 32 మంది ఉపాధ్యాయులు పాల్గొనగా 16 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయడం జరిగిందన్నారు.త్రోబాల్ కు 20 మంది మహిళా ఉపాధ్యాయులు పాల్గొనగా 12 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు.క్రికెట్ మరియు త్రోబాల్ క్రీడలకు ఎంపిక కాపాడిన ఉపాధ్యాయులను 13-12-2025 14-12-2025 తేదీలలో డివిజనల్ స్థాయిలో నిర్వహించబడే పోటీలకు పంపడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. ఈ పోటీల నిర్వహణ కార్యక్రమంలో ఎంఈఓ 2 లక్ష్మి, హెడ్మాస్టర్ వెంకటరమణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.టీ తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాంబాబు , గ్రామ పెద్దలు, రైతులు పాల్గొని ఉన్నారు.

# పెంచలయ్యను చంపిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి. సిపిఎం



**పోడూరు, డిసెంబర్ 2,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ):** గంజాయి మత్తుమందులను అడ్డుకొని నెల్లూరులో ప్రజలకు అండగా నిలిచిన కె పెంచలయ్యను చంపిన వారిని, ప్రోత్సహించిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలనిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేత గోపాన్ డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం సిపిఎం పోడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పోడూరు కొత్తపేట అంబేద్కర్ విగ్రహం వద్ద పెంచలయ్యే ప్లకార్డులతొ కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ గంజాయి మత్తుమందులతో కుటుంబాలను నాశనం చేస్తున్నటువంటి ముఠాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని గోపాలన్ అన్నారు.మరణాయుధాలతో బైక్ పై వెళుతున్న పెంచలయ్యను తరిమితరిమి చంపడం గంజాయి మాఫియా ఉందనేది స్పష్టంగా తెలుస్తుందన్నారు . గంజాయి మత్తు మందులు అమ్మకాలు చేస్తున్న మహిళా కామాక్షి హత్యకు పాల్పడిన ఇతర ముఠా సభ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. హత్యపై హెూంమంత్రి అనిత కనీసం స్పందించలేదని విమర్శించారు. గంజాయి పై పోరాడే వారికి భరోసా ఇవ్వగలరా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా గంజి మాఫియాకు బలైన కుటుంబాన్ని సందర్శించి భరోసా కల్పించాలన్నారు . పెంచలయ్య కుటుంబానికి ఆర్థికంగా సాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలనిఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నేతలు కె వెంకటేశ్వర్లు, పిల్లి ప్రసాద్, బి వెంకట్రావు, బి శ్రీను, ప్రజాసవం ఉదయ్, డి బాలు, డి సంతోష్, డి ఈశ్వర్, డి వంశీ, టి దీవెన కుమార్, ఆర్ శశి కుమార్, ఏ వెంకటేష్, డి శ్రావణ్, వి లక్ష్మణరావు, ఎ పెద్దిరాజు,వి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 4న కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవ వేడుకలు.




**రుద్రవరం డిసెంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం సమీపంలోనినల్లమల అడవుల లోపచ్చని కొండల మధ్యన. అందమైన ఆహ్లాదక రమైన. చుట్టుపచ్చని పొలాల మధ్యలో వెలిసిన టువంటి గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో వెలిసినటువ ంటిఅవధూత కాశిరెడ్డి నాయన 30వ ఆరాధన మహోత్సవము నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ నిర్వాహ కులు తెలిపారు. మంగళవారం వారు అధ్యక్షులు.. గుబ్బ చంద్రశేఖర రావు శెట్టి నల్లగట్ల వెంకట సత్యనారాయణ నల్లగట్ల వెంకటేశ్వర్లు. సాయినాథ్ టెక్స్టైల్ ( బట్టల వ్యాపారం)ఎల్ వి రంగనాయకులు నల్లగట్ల వెంకటసుబ్బ నరసయ్యవంక దారి శ్రీనివాసులు కొల్లం కేసి నరసింహులు నల్లగట్ల లక్ష్మీనారాయణ ఆళ్లగడ్డ పసుపుల వీరయ్య తెలిపారు. 4-12-2025 గురువారం ఉదయం. మార్గశిర శుద్ధ పౌర్ణమి లక్ష పార్థివ లింగార్చన. ఉదయం గణపతి పూజ. పుణ్య వాచనం కలిసా స్థాపన. లక్ష్మీనరసింహస్వామి వారికి. మరియు అవధూత కాశీనాయనకి విశేష అలంకరణ. పుట్ట మన్నుకి పంచ సూక్తులతో. జలాభిషేకం. పంచామృత అభిషేకం. నిర్వహించబడును. అనంతరం. లక్ష్మీ గణపతి హెూమము. సుదర్శన హెూమము. గురు హెూమము. నవగ్రహ హెూమము. ఆవాహిత హెూమము. మహా పూర్ణాహుతి. అనంతరం మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు విజయవంతం చేయాలని వారు కోరారు.

# తెలిసే సాగుతుందా? ముగా జీవాల పై అక్రమ సంపాదన



**వెలేరుపాడు,ప్రజా జ్యోతి, డిసెంబర్ 2** :నోరులేని మూగజీవాల అక్రమ తరలింపు గోదావరి నది సాక్షిగా సాగుతుంది.గోదావరి అవతల చింతూరు,చట్టి ప్రాంతాల నుంచి గోదావరి నది దాటి వేలేరుపాడు మండలంలోకి ప్రవేశిస్తున్నాయి.ఏకంగా 10 నుంచి 15 శాల్తీలు ఒకేసారి నది ఒడ్డుకు చేర్చడం,అక్కడి నుంచి కూలీల సహాయంతో కాలినడకన వస్తూ అనుకున్న స్థావరానికి చేర్చటం జరుగుతుందని సమాచారం. మంగళవారం 10 నుంచి 15 శాల్తీల పశువులు గోదావరి నది దాటి వెలేరుపాడు మండలంలోకి ప్రవేశించాయి. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి కూలి మనుషుల సహాయంతో తోలుకు వచ్చి విక్రయిస్తున్నట్లు సమాచారం. గోదావరి నది లోతుగా ఉండటం వలన నది దాటడం సాధ్యం కాదు.పట్టపగలే పడవ సహాయంతో తోలకాలు జరుగుతున్నాయంటే ఎంత దర్జాగా సాగుతుందనేది స్పష్టం అవుతుంది.ఎవరికి అనుమానం రాకుండా మేత మేపుకుంటూ చేరాల్సిన స్థావరానికి కూలి మనసులతో చేర్చడం,ఇలా నెలకు నాలుగైదు సార్లు ఓ వ్యక్తి ప్రమేయంతో జరుగుతుందని సమాచారం.మరి పట్టపగలే జరుగుతుంటే తెలియాల్సిన వారికి తెలియకుండా సాగుతుందా,లేక తెలిసే తెలియనట్లు సాగుతుందా అనేది ప్రశ్నర్థకం గా మారింది.

# రోడ్డు పనులకు భూమి పూజ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



**డిసెంబర్ 2 ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాప్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు మండల పరిధిలోని తాళ్ళమాపురం రాజువారిపేట రోడ్డు నుండి సగిలిగుడ్డుపల్లెకు బి.టి రోడ్డు 48 లక్షల వ్యయంతో,సగిలిగుడ్డుపల్లె నందు అంతర్గత సి.సి రోడ్డు 15 లక్షల వ్యయంతో పనులకు భూమి పూజ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డి.ఇ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎ.ఇ గణేష్,సిగినేని కొండారెడ్డి,కట్టమీది మోహన్ రెడ్డి,రఘురామిరెడ్డి, రాజేష్, కట్టమీది రామకృష్ణారెడ్డి,కట్టమీది జయవర్ధన్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున,తాళ్ళమాపురం సర్పంచ్ కొండారెడ్డి,రామచంద్రారెడ్డి,దండు శీను,గంగిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి,రమేష్,సుబ్బయ్య,కల్లూరునిరంజన్ రెడ్డి,ప్రసాద్,భాస్కర్ రెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతన్న కోసం - రైతు భరోసా..ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు డిసెంబర్ 02(ప్రజా జ్యోతి ):** పెసలదిన్నె గ్రామాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా కొత్తగా మంజూరైన వితంతు పింఛను లబ్ధిదారులకు అందజేశారు. రైతన్న కోసం - రైతు భరోసా కార్యక్రమంలో పాల్గొని రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.గ్రామంలో నిర్మించిన కొత్త రోడ్డును ప్రారంభించి, మిని గోకుళం షెడ్ నిర్మాణానికి శుభారంభ పూజలు నిర్వహించారు.అలాగే గ్రామంలోని రోడ్లు, చెరువులు, పొలం రాస్తా, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా వంటి ప్రజాప్రయోజన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామ ప్రజలకు తల్లికి వందనం, మెగా డిస్సీ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రైతు భరోసా మరియు ఇతర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు.గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలఅభివృద్ధే లక్ష్యం

### విద్యాకమిటీ చైర్మన్ భీమన్న

### దాతల సహకారంతో వాలీబాల్ గ్రౌండ్ ఏర్పాటు



**నందవరం డిసెంబర్ 02(ప్రజా జ్యోతి ):** కేజీబీవీ పాఠశాల అభివృద్ధే లక్ష్యమని విద్యాకమిటీ చైర్మన్ భీమన్న తెలిపారు .పాఠశాలలో నూతన వాలీబాల్ గ్రౌండ్ ప్రారంభోత్సవం మంగళవారం పిఈటి శిరోమణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా మండల వైద్యాధికారిని శ్రీలేఖ, వ్యవసాయ అధికారిని సరిత,జనసేన మండల అధ్యక్షులు పెద్ద ఎల్లప్ప,తుగ్గలి ఈరన్న గౌడ్,హెడ్ కానిస్టేబుల్ రవి,వైస్ చైర్మన్ సునీత పాల్గొన్నరు.వారిని పిఈటి,చైర్మన్ ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు.ముఖ్య అతిధులు రిబ్బన్ కట్ చేసి గ్రౌండ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యాధికారిణి శ్రీలేఖ,సరిత మాట్లాడారు.విద్యతోపాటు ఆటలు కూడా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు.మానసిక సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే ప్రశాంతమైన వాతావరణంలో క్రీడలు ఆడాలని తెలిపారు. జనసేన మండల అధ్యక్షుడు ఎల్లప్ప,రవి మాట్లాడారు.విద్యార్థులు క్రీడారంగంలో అభివృద్ధి చెందాలని కోరారు.క్రీడల ద్వారా మానసిక ఉల్లాసము, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ఎల్లప్పను విద్యార్థులు,ఉపాధ్యాయులు కబడ్డీ గ్రౌండ్ కు సహకరించాలని కోరగా ఆయన స్పందించి కబడ్డీ గ్రౌండ్ నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తానన్నారు.ఈరన్న గౌడ్ మాట్లాడారు. స్కూల్ అభివృద్ధికి మరింత సహాయాన్ని అందిస్తామని తెలిపారు.రాబోయే పదవ తరగతిలో స్కూల్లో ప్రథమ స్థానాన్ని సాధించిన విద్యార్థినికి బహుమతినందిస్తానన్నారు. పీఈటి శిరోమణి మాట్లాడారు. పాం శాలలో విధులు నిర్వహిం చినప్పటినుండి గ్రౌండ్ సదుపాయం లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాము. చైర్మన్ స్ప ందించి వాలీబాల్ కోటు నిర్మి ంచడం ఆనందదాయకమని తెలిపారు.ఈ సందర్భంగా భీమన్న మాట్లాడారు. చైర్మన్ గా ఎన్నికైనప్పుడు నుండి స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తు న్నట్లు తెలిపారు.చైర్మన్ గా ఎన్నిక కావడం అదృష్టంగా భావించాను,పేద విద్యార్థు లకు సహాయం చేయడానికి దేవుడు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావించానన్నారు.మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.మా పాఠశాలలో విద్యార్థులు రాష్ట్రీయ స్థాయికి ఎన్నికైన వాళ్ళు ఉన్నారు.క్రీడా స్ఫూర్తి ఉన్న మైదానం అనుకూలంగా లేకపోవడం వలన వారి క్రీడాభివృద్ధికి సహాయం చేయాలన్న సంకల్పంతో దాతలను సహకారం అడగడం జరిగింది. అడిగిన వెంటనే చాలామంది వ్యక్తులు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.జనసేన మండల అధ్యక్షులు 18 వేలు,సాఫ్టవర్ ఇంజనీర్ నల్లంగి నాగరాజ్ 10 వేలు, టిడిపి నాయకులు బోయ వీరేష్ 4వేలు,ఎల్ఐసి తుగ్గలిఈరన్న గౌడ్ 3వేలు,కోట వీధికి చెందిన కానిస్టేబుల్ లక్ష్మణ 2 వేలు,కానిస్టేబుల్ బి.రవి వెయ్యి రూపాయలు,విద్యా కమిటీ వైస్ చైర్మన్ సునీత 2వేలు,విజయ్ 500 ఇచ్చారన్నారు.తన వంతు సహాయంగా 8 వేలు ఇచ్చి నట్లు భీమన్న తెలిపారు.విద్యార్థుల క్రీడాభివృద్ధికి సహాయాన్ని అందించిన దాతలకు,గ్రౌండ్ అభివృద్ధికి తనతో పాటుగా కృషచేసిన విశాలాంధ్ర విలేకర్ గోవింద్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఉపాధ్యాయులు,చంద్ర.అంజి ,ఇర్ఫాన్ ,ఆదిల్, పవన్,పూలచింతశంకర్,రామలింగడు,నరసింహులుపాల్గొన్నారు.

# శవ రాజకీయాలు చేయడం మా నాయకుడికి అలవాటులేదు

**.మాజీ మున్సిపల్ చైర్మన్ వై.పి.రమేష్ కు రీ కౌంటర్ ఇచ్చిన మాజీ రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్,పాలక్షి.**

**వాల్మీకులు ఎప్పుడు తలారి రంగయ్య గారి వెంటే నడుస్తారు...ఎమ్మెల్యే దగ్గర మెప్పు పొందేదుకే వాల్మీకుల ఆత్మ గౌరవాన్ని పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసం.**





**కళ్యాణదుర్గం ఇంఛార్జి మంజునాథ్ బీ డిసెంబర్ 2 ( ప్రజా జ్యోతి) :** కళ్యాణదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మాజీ ఎంపీ తలారిరంగయ్య పై కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు వై.పి.రమేష్ నోటికొచ్చినట్టు మాట్లాడడం పద్ధతి కాదని ఆయన మాట తీరు మార్చుకోవాలని పలువురు వైసిపి నాయకులు హితవు పలికారు.ఈరోజు మండల కేంద్రంలో వైసీపీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు స్వగృహంలో,విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కెంచంపల్లి పాలాక్షి,వైసిపి మండల ఉపాధ్యక్షులు మందలపల్లి భీమప్ప,వైసిపి మహిళతాలూకా అధ్యక్షురాలు నాగలక్ష్మి,బసాపురం సర్పంచ్,బొమ్మయ్యలు ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఉన్నత విద్యావంతుడు,ఎంపీగా పనిచేసిన తలారి రంగయ్యకు ఎదుటి వ్యక్తిని గౌరవించే లక్షణం ఉందన్నారు.అలాంటి వ్యక్తిపై టీడీపీ నేత వైపి రమేష్ మాట్లాడుతూ రంగయ్య శవ రాజకీయాలు చేస్తున్నారని ,ఆయన అజ్ఞాని అంటూ మాట్లాడే మాట తీరు మార్చుకోవాలి అన్నారు.అంతేకాదు జేసీ కుటుంబాన్ని కాదని ఒక సామాన్య అధికారైన తలారి రంగయ్యను అనంతపురం ఎంపీగా గెలిపించారంటే బోయ కులస్థుల ఓటు పవర్ ఏ పరిధిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు కూటమిప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో రెడ్డి బుక్ రాజ్యాంగ పాలనలో భాగంగా హత్యలు,ఆత్మహత్యలు ఎవరి వల్ల జరుగుతున్నాయో, దౌర్జన్యాలు,ముఖ్యంగా మహిళలపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నది ఎవరో ప్రజలకు బాగాతెలుసు అన్నారు.మాజీ ఎంపీ రంగయ్య ఎక్కడ శవాలను అడ్డం పెట్టి శవ రాజకీయాలు చేయడం లేదన్నారు.విగ్రహాలను పెట్టి కుల రాజకీయాలు చేస్తు,ప్రజలను రెచ్చగొడుతున్నది మీరే, విగ్రహాలు ఏర్పాటు వల్ల ఆ కులాలకు జరిగిన అభివృద్ధి ఏమి టో చెప్పాలన్నారు.ఉన్న విగ్రహాలు తీసేసి కొత్త విగ్రహాలు పెట్టడంవల్ల నియోజకవర్గ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు .బ్రహ్మసముద్రం మండలానికి చెందిన టీడీపీ కార్యకర్త ఆనంద్ ను హత్య జరిగినట్లు ఆడియో వివ రాలు ఉన్నాయి,తమ బిడ్డను హత్య చేశారని ఫిర్యాదుచేసిన పట్టించుకోకుండా అది ఆత్మహత్యని నిర్ధారించటం ఎంతవరకు సమంజసం అన్నారు.మీకార్యకర్త ఆనంద్ హ త్య విషయంలో మీరు స్పందించి ఉంటే ప్రతిపక్షంగా మా అవసరం వారికి ఉండేదే కాదన్నారు.వర్షాలులేక పెట్టిన పంటకు దిగుబడిరాక,కాస్తో కూస్తో దిగుబడి వచ్చిన పంటలకు ధరలు లేక రైతుల అల్లాడిపోతున్నారు వాళ్ళ గురించి ఆలోచించాలన్నారు,గత ఐదుసంవత్సరాలు కాలంలో రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభుత్వంలో సచివాలయాలు,రైతు భరోసాకేంద్రాలు,విలేజ్ క్లినిక్ నాడు,నేడు ద్వారా అనేక ప్రభుత్వపాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేశామ న్నారు.అభివృద్ధి అభివృద్ధి అని చెప్పుకుంటున్న తెలుగు దేశంపార్టీ నాయకులు కూటమిప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు.ఎమ్మెల్యే మెప్పుకోసం ఏది పడితే అది మాట్లాడడం తెలుగుదేశంపార్టీ నాయకులకు మంచిదికాదని ,వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు పెట్టి వారి పాపాలను మూటగట్టుకున్న మీకు పాపం పండేరోజు వస్తుందన్నారు.మా తలారి రంగయ్య గారి విషయంలో తప్పుగా మాట్లాడితే చూస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ,ఈరన్న, కేంచంపల్లి రోడ్డయ్య, అప్పాచిపాళ్యం రఘు,నాగేంద్ర,పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు బాధిత కుటుంబాలకు మానవ దృక్పథంతో బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలి

### వైఎస్ఆర్సీపీ పార్లమెంట్ ఇంచార్జ్ బుట్టా రేణుక

### 16వ రోజు నిరాహార దీక్షలకు మద్దతు తెలియజేసిన వైయస్సార్సీపి పార్లమెంట్ సమన్వయకర్త శ్రీ బుట్టా రేణుక



**ఏమ్మిగనూరు డిసెంబర్ 02(ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తూ మరణించిన 13 మంది పారిశుద్ధ కార్మికుల కుటుంబ సభ్యులకు మానవ దృక్పథంతో కారుణ్య నియమం కింద ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని వైయస్సార్సీపి కర్నూలు జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక అన్నారు. ఏఐటీయూసీఐ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో చేపట్టిన 16,వ రోజు కార్మికుల నిరాహార దీక్షలకు బుట్టా రేణుక పాల్గొని మద్దతు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలు తెగించి పనిచేసిన పారిశుద్ధ కార్మికుల సేవలను వెలకట్టలేనిది, ఎక్కడకు విపత్తు వచ్చినా వరదలు వచ్చినా పారిశుద్ధ కార్మికుల అక్కడికి వెళ్లి పని పనిచేయడం జరిగిందని ఆమె గుర్తు చేశారు.అలాంటి పారిశుద్ధ కార్మికులకు విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యాలతో మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు మానవ దృక్పథం చూపించకుండా రోడ్డుమీద కూచిపెట్టడం బాధాకరమని ఆమె అన్నారు.పనిచేస్తూ మరణించిన కార్మికులకు ఇతర మున్సిపాలిటీలలో మానవ దృక్పథంతో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని కానీ మన మున్సిపాలిటీలో ఇప్పటివరకు చనిపోయిన కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం బాధాకరమని ఆమె తెలిపారు.తక్షణమే కలెక్టర్ తో మాట్లాడి చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియమం కింద ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) జిల్లా నాయకులు రాజు, ఏఐటీయూసీ నాయకులు తిమ్మా గురుడు, విజయేంద్ర, మున్సిపల్ కార్మిక నాయకులు ఎల్లప్ప, శివకృష్ణ, ప్రతాప్, హరి ప్రసాద్, సల్మాన్,మునీంద్ర ఇస్మాయిల్,లక్ష్మన్న,అరిఫ్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.వైఎస్ఆర్సిపి నాయకులు బుట్టా ప్రతుల్, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్స్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైదుకూరు నియోజకవర్గంలో స్మశానలకు మహర్దశ

**డిసెంబర్ 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రాష్ట్రంలో దేశంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల తో ఎవరు చేయని స్మశాన అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే. ఎన్నికల హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఇరవై లక్షలు నిధుల తో అభివృద్ధి చేసిన దయానఖాన్ పల్లె స్మశాన వాటికను ప్రారంభించిన ఎమ్మెల్యే. గతంలో మనిషి మరణిస్తే అంత్యక్రియలు చేయాలంటే అవస్థలు పడాల్సిన పరిస్థితి. కొన్ని స్మశానలకు దారులు లేక ప్రజల అవస్థలు పడుతున్న పరిస్థితి పై ద్రుష్టి సారించిన ఎమ్మెల్యే. నాగిరెడ్డి పల్లె స్మశానం దారి ఆక్రమించారనీ ఎమ్మెల్యే కు పిర్యాదు చేసిన మహిళలు. సమస్య పరిష్కారం చేయాలనీ తహసీల్దార్ నరేంద్ర ను ఆదేశించిన ఎమ్మెల్యే. మైదుకూరు నియోజకవర్గం లో మొదట 61 స్మశానాల అభివృద్ధి చేపట్టాము. మైదుకూరు మండలంలో 13 స్మశాన వాటిక లభివృద్ధి చేస్తున్నాం అందులో మొదటిది నేడు ప్రారంభించాము. రాష్ట్రంలో దేశంలో ఎవరూ చేయని స్మశాన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. మైదుకూరు నియోజకవర్గంలోని మిగతా 60 స్మశానాల అభివృద్ధి మార్చేలోపు పూర్తి కావాలి. నియోజకవర్గంలో మొత్తం 600 స్మశానాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఉన్నాం. స్మశానాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాం. చనిపోయిన వ్యక్తి అంత్యక్రియలు ప్రశాంతంగా జరగాలన్నదే ఆశయంగా స్మశానాలను అభివృద్ధి చేస్తున్నాం. గ్రామాల్లో స్మశానాల దారులు స్మశాన వాటిక కబ్జా చేసిన పరిస్థితి. బ్రహ్మంగారిమఠంలో పెద్ద పంచాయతీ స్మశాన వాటిక కేవలం 40 సెంట్లు మాత్రమే ఉండేది. సర్వే చేస్తే 10 ఎకరాలు తేలింది. డయంకాన్ పల్లెలో స్మశాన వాటికను నిర్మిం చిన నాయకుడు కృష్ణారెడ్డికి అభినందనలు. ఇతర అభివృద్ధి పనుల కంట్రీ స్మశాన వాటికన్నా అభివృద్ధి చేస్తే స్థానిక నాయకుడికి మంచి పేరు వస్తుంది. స్మశాన వాటికల అభివృద్ధి పనులకు బిల్లులు రావన్న అపోహ నాయకుల్లో ఉండవచ్చు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మార్చిలోపే ఖాతాలో జమవుతాయి. బ్రహ్మంగారిమఠం 13 చాపాడు 11 దువ్వూరు 9 కాజీపేట 15 మైదుకూరు 13 మొత్తం 61 స్మశానాలకు గాను నేడు ఒకటి ప్రారంభించాము. ఐదేళ్ల కాలంలో ప్రతి గ్రామంలో స్మశాన అభివృద్ధి చేసి సౌకర్యంగా ఉంచాలని నా ఆశయం. స్మశానం మంజూరు చేస్తే స్మశానానికి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తారు తరువాత కబ్జా చేసే అవకాశం ఉండదు ప్రజలే అడ్డుకుంటారు.



# ఆదోని జిల్లా ఏర్పాటు పై మద్దతు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ..బుట్టా రేణుక

**ఏమ్మిగనూరు డిసెంబర్ 02(ప్రజా జ్యోతి):** రాయలసీమ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపింది. ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు ఆదోనిలో ఏర్పాటు చేసిన శిబిరానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాజీ ఎంపీ బుట్టా రేణుక భారీ జనసందోహంతో హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు నుండి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో నేతల ఆధ్వర్యంలో ఆదోనికి చేరుకున్నారు. ఎమ్మిగనూరులోని డా. వైయస్సార్ విగ్రహానికి పూల దండలు సమర్పించిన అనంతరం, శ్రేణులు వాహనాల వరదలా ఆదోనికి బయలుదేరారు. బుట్టా రేణుక, బుట్టా ప్రతుల్ నేతృత్వం వహించిన ఈ ర్యాలీ ఆదోని పట్టణంలో బహుళ క్యాడర్ పాల్గొనటంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయలసీమ పశ్చిమ ప్రాంతంలో అభివృద్ధి అవకాశాలు ఇంకా అనేకం ఉన్నప్పటికీ, పరిపాలనా విభజన లోపంతో ఈ ప్రాంతాలు ఇప్పటికీ వెనుకబడపోయాయని పేర్కొన్నారు. ఆదోని, మంత్రాలయం, ఆలూరు, ఎమ్మిగనూరు వంటి మండలాలు విస్తారమైన జనాభా కలిగి ఉన్నప్పటికీ, కర్నూలుకు దూరం కారణంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందడం లేదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాలు రాష్ట్రంలో అక్షరాస్యతలో అత్యంత వెనుకబడిన మండలాలకు చెందుతాయని, కోసిగి, హొళగుందా, ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు వంటి ప్రాంతాల్లో చదువు, ఆరోగ్యం, ఉపాధి, వ్యవసాయం, సదుపాయాలు అభివృద్ధి చెందాలంటే పరిపాలనా పునర్వ్యవస్థీకరణ తప్పనిసరి అని నాయకులు అభిప్రాయపడ్డారు. ఆర్డీఎస్, గుండ్రేవుల, పులికనుమా వంటి ప్రాజెక్టులు సక్రమంగా అమలు చేస్తే సాగునీరు, త్రాగునీరు సమస్యలు గణనీయంగా తగ్గుతాయని అని అన్నారు .రాయలసీమ పశ్చిమ ప్రాంతంలో కరువు, వలసలు, నిరుద్యోగం వంటి సమస్యలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్న నేపథ్యంలో, ప్రాంతీయ ప్రజలకు సమీపంలోనే పరిపాలన అందే విధంగా ఆదోని జిల్లాగా ప్రకటించడం అత్యవసరమని నాయకులు భావించారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించాలంటే జిల్లా స్థాయి పరిపాలన అవసరం ఉన్నదని వారు వివరించారు. ప్రజల దీర్ఘకాలిక కోరికను, ప్రాంత అభివృద్ధి అవసరాన్ని, వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆదోని జిల్లాగా ఏ ర్పాటు చేయాలని ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవా లని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ప్రాం తీయ ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా ప్రభుత్వం స్పందించాల్సిన సమయం వచ్చిందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, సీనియర్ నాయకులు మురారి రెడ్డి, నందవరం మండలం శివప్ప గౌడ్, ముగతి విరుపాక్షి రెడ్డి,పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



# ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అలు పెరుగని పోరాటం చేస్తాం.

.జిల్లా కమిటీ సభ్యులు.

పల్లె పల్లెకు పర్యటించి మాదిగల సమస్యలను పరిష్కరిస్తాం.

ఉసురుపాటి బ్రహ్మన్న అడుగుజాడల్లో కమిటీని బలోపేతం చేస్తాం.







**కళ్యాణదుర్గం ఇంఛార్జి మంజునాథ్. బీ డిసెంబర్ 2 ( ప్రజా జ్యోతి ).:** విజయవాడ నగరంలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ అత్యవసర సమావేశంలో భాగంగా జిల్లా అధ్యక్షులు గురుమూర్తి మాట్లాడుతూ,భవిష్యత్ కార్యాచరణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌరవ మాన్యశ్రీ ఉసురు పాటి బ్రహ్మయ్య మాదిగ,తీసుకునే నిర్ణయముతో మేము ఏకీభవిస్తూ అన్న కమిటీని బలోపేతం చేస్తామని, ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అనంతపురం జిల్లాలో ప్రతి మాదిగ పల్లెలో పర్యటించి మాదిగల సమస్యలను ఎప్పటికప్పుడు కనుక్కొని వాళ్ళకి తోడుగా ఉంటామని అప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని అన్న తెలియజేస్తూ త్వరలో విజయవాడ కేంద్రంగా వేలాదిమంది మాదిగలతో మహాసభ కార్యక్రమం ఉంటుందని దీనికి పెద్ద ఎత్తున మహాసభ కార్యక్రమం ఉంటుందని దీనికి పెద్ద ఎత్తున మాదిగలను తరలించే విధంగా చూడాలని అన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే జిల్లా గురుమూర్తి మాదిగ.జిల్లా సీనియర్ నాయకులు ఆలూరు గంగాధర.జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందప్ప,రాయదుర్గం తాలూకా అధ్యక్షులు ఎం.వన్నూరు స్వామి,రాయదుర్గం సీనియర్ నాయకులు కలేకుర్తి మల్లి,కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షులు కృష్ణాపురం బాబు,రాయదుర్గం తాలూకా ఉపాధ్యక్షులు బొమ్మనహాల్ సురేష్,కంబదూర్ మండల అధ్యక్షులు గంపల రామాంజనేయులు,శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి.తిప్పే స్వామి,గుమ్మగట్ట మండల అధ్యక్షులు సురేష్,మండల ఉపాధ్యక్షులు మహేష్,కనేకల్ ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# జోరు వానలో కొత్త పెన్షన్ పంపిణీ చేసిన ఆవులు వాసు



**విడవలూరు డిసెంబర్ 2 ప్రజా జ్యోతి :** మండలంలోని రామచంద్రపురం పంచాయతీల క్ష్మీపురం గ్రామాలలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తమకు ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని నిరూపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతమ్మ ఆదేశాల మేరకు కొత్త పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు ఆవులు వాసు టిడిపి నాయకుల తో కలసి లబ్ధిదారులు ఇంటికి వెళ్లి పెన్షన్లు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారుసచివాలయంసిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా గంజాయిని తరలిస్తున్న దంపతులు అరెస్ట్- కొడవలూరు పోలీస్ సిబ్బంది



**కొడవలూరు డిసెంబర్ 2 ప్రజా జ్యోతి :** మండలంలోని గండవరం ఫ్లైఓవర్ దగ్గర తమకు వచ్చిన సమాచారం మేరకు నెల్లూరు రూరల్ డిఎస్పి జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, సి సి ఎస్ సిఐ అశోక్ కుమార్, కొడవలూరు సర్కిల్స్ సిఐ సురేంద్రబాబు, కొడవలూరు, విడవలూరు సబ్ ఇన్స్పెక్టర్లు, వారి బృందాలతో కలిసి రిక్కీ నిర్వహించగా, అనుమానాస్పదంగా కనబడిన బక్కి చినరాజు, భక్తి లక్ష్మి దంపతులను పోలీసు వారు అడ్డగించి వారి దగ్గర 7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలోకొడవలూరు సిఐ సురేంద్రబాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గంజాయి తరలిస్తున్న దంపతులను అరెస్టు చేయడం జరిగిందని, మండల కేంద్రంలో ఇటువంటి అక్రమ తరలింపులను జరిపిస్తే సహించేది లేదని, ఇటువంటి వారి వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, ఇటువంటి వ్యక్తులపై ఎవరికైనా అనుమానం కలిగితే మాకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోపెయంగా ఉంచడం జరుగుతుందని వెల్లడించారు, తధానంతరం తమ సిబ్బందిని అభినందించారు.

# జాతీయ స్థాయి క్రికెట్ కు ఎంపికైన కళ్యాణదుర్గం పట్టణ విద్యార్థి షేక్ మహమ్మద్ తన్వీర్.

## జాతీయ స్థాయి క్రికెట్ కు ఎంపిక పట్ల ప్రశంసలు కురిపిస్తున్న స్నేహితులు,కుటుంబ సభ్యులు.



**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 2 ( ప్రజా జ్యోతి ) డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం పట్టణంలోని మారెంపల్లి కాలనీకి చెందిన షేక్ దాదాపీర్,ఏఆర్ కానిస్టేబుల్ కుమారుడు షేక్ మహమ్మద్ తన్వీర్ క్రికెట్లో ఎంతో ప్రతిభ గల కుర్రాడు.నేడు రాష్ట్ర స్థాయిలో రాణించి,జాతీయ స్థాయి క్రికెట్ కు ఎంపికయ్యాడు.దీంతో కళ్యాణదుర్గం పేరును జాతీయ స్థాయికి తీసుకెళ్లాడు తన్వీర్.గమనించిన తండ్రి క్రికెట్ వైపు ప్రోత్సహించారు.అయితే మెట్టుకి మెట్టు పైకి ఎక్కి పాఠశాల స్థాయి,మండల స్థాయి,జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి ఇలా అన్ని స్థాయిల్లో ప్రతిభ కనబరిచి నేడు జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాడు.నవంబర్ నెల 29,30 తేదీల్లో మరియు ఈ నెల డిసెంబర్ 1వ తేదిన గుంటూరు లో జరిగిన ఎస్జేఎఫ్ అండర్ 14వ రాష్ట్ర స్థాయి క్రికెట్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక జరిగింది.దీంతో తోటి విద్యార్థులు,స్నేహితులు,వారి కుటుంబ సభ్యులు ప్రశంసలు కురిపించారు.మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.మరియు ఈ సందర్భంగా క్రికెటర్ షేక్ మహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ,నన్ను మా నాన్న షేక్ దాదాపీర్ ఎంతో ప్రోత్సహిస్తే,మా కోచ్లు దాదాక్షలందర్,హరిలు నాకు చాలా మెలుకువలు నేర్పారని అన్నారు.అనంతపురం ఆర్ట్స్ కళాశాల క్రికెట్ అకాడమీలో నాకు శిక్షణ ఇచ్చారని వారిని నేను ఎప్పటికి మరువలేను అని అన్నారు.జాతీయ స్థాయి క్రికెట్లో రాణించి నాపై మా నాన్న నమ్మకాన్ని,మా గురువులు ఇచ్చిన శిక్షణను వృథా కానివ్వకుండా బాధ్యతగా క్రికెట్ లో రాణిస్తానని మహమ్మద్ తన్వీర్ ఈ సందర్భంగా వివరించారు.

# విద్యార్థులకు దుప్పట్లు మరియు కార్పెట్లు అందజేత



**ఆళ్లగడ్డ డిసెంబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్ళగడ్డ ప్రభుత్వ బిసి సంక్షేమ బాలుర వసతి గృహం నందు 90 మంది విద్యార్థులకు 90 దుప్పట్లు , 90 కార్పెట్లు వసతి గృహ సంక్షేమాధికారి యం.సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నకు హాస్టల్ భవన మరమ్మత్తులకు మరియు కిటికీలకు మెస్ సదుపాయాలు కొరకు ప్రతిపాదనలు పంపామని, పేద విద్యార్థులకొరకు ప్రభుత్వం సదుపాయాలు కల్పించడం హర్షణీయమని అన్నారు.

# మూడు నెలల ఫించన్ అవ్వకు అందజేత

- అనారోగ్యం కారణంగా 3 నెలలుగా విశాఖపట్నంలో నివాసం ఉంటున్న లబ్ధిదారునిరాలు
- విశాఖపట్నం వెళ్ళి లబ్ధిదారునికి ఫించన్ అందజేసిన టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం వెళ్ళి లబ్ధిదారురాలు దుప్పల లక్ష్మీ టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు 3 నెలల ఫించన్ అందజేశారు. దుప్పల లక్ష్మీ అనారోగ్యం కారణంగా విశాఖపట్నంలో నివాసం ఉంటున్న తన కుమారిని వద్ద ఉంటూ చికిత్స పొందుతుంది. దీంతో ఆమె ఫించన్ అందుకునేందుకు రాలేని పరిస్థితులు ఏర్పడటంతో సీపాన శ్రీరంగ నాయకులు 3 నెలల ఫించన్ మొత్తం రూ. 12 వేలు ఆమెకు అందజేశారు. ఈయనతో పాటు పెనుబర్తి నీటి సంఘం ప్రెసిడెంట్ గురుగుబెల్లి రామారావు , గోకర్నపల్లి మాజీ ఉప సర్పంచ్ అన్నెపు భాస్కరరావు ,టీడీపీ సీనియర్ నాయకులు సీపాన వెంకటరణారావు, ఎనర్జీ అసిస్టెంట్ సీపాన ఆసిరినాయుడు తదితరులు ఉన్నారు.

## భైరవాణితిప్ప ప్రాజెక్ట్ నీటిని రబీ పంటకు సద్వినియోగం చేసుకోండి కన్వీనర్ శ్రీరాములు.



**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 2 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** : నేడు కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలు మేరకుభైరవాణితిప్ప ప్రాజెక్ట్ సమీపంలో ఇన్స్పెక్షన్ బంగ్లాలో నీటిపారుదల ఆయకట్టదారుల సమావేశంలో బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ ప్రస్తుతం బిటిపి ప్రాజెక్టు 1655 అడుగులతో నిండి ఉన్నందున రొటేషన్ పద్ధతిలో బీటీ ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువ కింద ఆయకట్టు నీటిని విడుదల చేయడం జరుగుతుంది.కావున ఎడమ మరియు కుడి కాలువ ఆయకట్టు రైతులందరూ సద్వినియోగం చేసుకుని పంటలు సకాలంలో పండించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిబ్బంది, చైర్మన్ కాలవ సన్నన్న ,వైస్ చైర్మన్ సుభాన్,నాగేంద్రప్ప,టిసి మెంబర్లు,బ్రహ్మసముద్రం మండల క్లస్టర్ 2 నాగరాజు,రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## 22వ వార్డులో కోటి సంతకాల సేకరణ చేపట్టిన వైకాపా నాయకులు



**గుంతకల్లు డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మంగళవారం గుంతకల్లు పట్టణం లోని 22 వార్డ్ కౌన్సిలర్ వెంకటలక్ష్మి అమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్ నియోజకవర్గం యువ నాయకుడు ఎన్.గాది లింగేశ్వర బాబు ( చిన్న బాబు) ఆదేశాల మేరకు వైకాపా పట్టణ అధ్యక్షులు ఎండిఆర్ ఖలీల్ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సంతకాల సేకరణలో భాగంగా వార్డులోని గడప గడపకు తిరిగి ప్రజలతో సంతకాలు చేయించారు.కార్య వైకాపా పట్టణ మైనారిటీ నాయకులు నూర్ నిజామీ, దౌలా,మజార్, కేశవరాజు, మున్సిపల్ కాంట్రాక్టర్ శివ వాల్మీకి పాల్గొన్నారు.

## శిరివెళ్ళ మండల డిప్యూటీ ఎంపీడీఓ గా అశ్విని కుమార్



**శిరివెళ్ళ : డిసెంబర్ 2- ప్రజా జ్యోతి** -మండల కేంద్రం లోని శిరివెళ్ల మేజర్ గ్రామపం చాయతీ ఈఓ అశ్విని కుమార్ కు శిరివెళ్ళ మండల డిప్యూటీ ఎంపీడీఓ 2 గా బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపిడిఒ సి శివ మల్లేశ్వరప్ప తెలిపారు.. ఉన్నత విద్యావంతులు విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా నిజాయితీకి నిలువుట ద్దంగా చురుకుగా పనిచేసే అశ్విని కుమార్ ను అధికారులు గుర్తించి శిరివెళ్ళ మండల డిప్యూటీ ఎంపీడీఓ గా బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశ్విని కుమార్ మాట్లాడుతూ శిరివెళ్ళ మండలంలోని ప్రతి ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో సమన్వయం చెందుతూ ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా బాధ్యతలు అప్పగించిన నంద్యాల జిల్లా కలెక్టర్ కు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ కు డిప్యూటీ ఎంపిడిఒ అశ్విని కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## దేవగుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్మార్ట్ కిచెన్ పరిశీలించిన జిల్లా కలెక్టర్



**డిసెంబర్ 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : జమ్మలమడుగు నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంగళవారం దేవగుడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్వహణలోకి తీసుకువచ్చిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్‌ను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నిర్వహణ ఎలా సాగుతోందని అడిగి తెలుసుకుంటూ, స్మార్ట్ కిచెన్ నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్రానికే ఆదర్శంగా జిల్లాలో నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ హాళ్లను జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ కూడా ఉన్నారు.

## ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఐదవ తేదీన గ్రీవెన్స్ కార్యక్రమం.

జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి వెల్లడి.



**అనంతగిరి మండలం. డిసెంబర్ 2. ప్రజా జ్యోతి న్యూస్ .రిపోర్టర్ శంకర్.** : అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం 24. గ్రామ పంచాయతీల పరిధి గిరిజన గ్రామాల ఓలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సివేరిదోన్ను దొర ఆధ్వర్యంలో అనంతగిరి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఐదవ తేదీ శుక్రవారం నాడు సమస్యలపై గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహణ జరుగుతుందని అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సి.హెచ్ మురళి తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు. కార్యకర్తలు .ప్రజలు విధిగా పాల్గొని వినతి పత్రాలు అందజేయాలని కోరారు.

# విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడొద్దు

- కూటమి పాలనలో గందరగోళ పరిస్థితుల్లో విద్యారంగం
- రాష్ట్ర చరిత్రలోనే భారీగా ఫీజులు బకాయిలు పెట్టిన కూటమి ప్రభుత్వం
- బకాయిలు పడ్డ నిధులను తక్షణమే చెల్లించేలా సీఎం చొరవ చూపాలి
- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం డిమాండ్



**ఆముదాలవలస,ప్రజా జ్యోతి న్యూస్** :రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్య రంగం గందరగోళంలో చిక్కుకుపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం తీవ్ర నిరాశను కలిగిస్తున్నదని మాజీ స్పీకర్, వైసీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం ఆవేదన వ్యక్తం చేశారు.ఆముదాలవలసలో తన స్వగృహంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంతో లక్షలాది మంది విద్యార్థు ల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎనిమిది క్వార్టర్లకు గాను సుమారు రూ.7, 800 కోట్లు కాలేజీలకు బకాయిలుగా పెండింగ్‌లో ఉంచారన్నారు.. ఎన్నికల సమయంలో నేరుగా కాలేజీలకు ఆరు నెలలకు ఒకసారి చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు మొండి చేయి చూపుతున్నారని మండి పడ్డారు.ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని, అనేక చోట్ల ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పేద విద్యార్థులు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉన్నా బకాయిల కారణంగా కళాశాలలు ఫీజులు కట్టాలని ఒత్తిడి చేయడం వల్ల చాలామంది అప్పులు తీసుకోలేక చదువును మధ్యలోనే వదిలేస్తున్నారు" అని చెప్పారు.వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి జగన్మోహన్ రెడ్డి హయాంలో పునర్జీవం లభించగా,ఇప్పుడు చంద్రబాబు సర్కారు ఆ పథకాన్ని అడుగంటబెట్టిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యాదీవెన కింద రూ.12,609 కోట్లు క్రమం తప్పకుండా త్రైమాసికాల వారీగా చెల్లించడమే కాక, గత టిడిపి ప్రభుత్వపు రూ.1,778 కోట్ల బకాయిలను కూడా తీర్చారని ఆయన గుర్తు చేశారు.జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యాదీవెన, వసతిదీవెన పథకాల కింద మొత్తం రూ.18,663 కోట్లు ఖర్చు చేసి విద్యార్థులకు పూర్తి భరోసా కల్పించారని తమ్మినేని వివరించారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా విద్యార్థుల చదువుకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసిన ప్రభుత్వమే అది అని అన్నారు .విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పాఠశాలల నుండి ఉన్నతవిద్య వరకు మొత్తం వ్యవస్థ కుదేలమైందన్నారు. ఫీజులు బకాయిలుగా పెడుతూ, విద్యను ప్రైవేటు కాలేజీల చేతిలో బందబాతులా వదిలేశారని పేర్కొన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రైవేటు కాలేజీలు 'మేము నడపలేము' అంటూ రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటం మానుకోవాలని హితవు పలికారు. వెంటనే రూ.7,800 కోట్లు విడుదల చేసి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పూర్వపక్షంగా అమలు చేయాలన్నారు ఆలస్యం ప్రతి విద్యార్థి జీవితానికే నష్టం అని డిమాండ్ చేశారు. యువనాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పాల్గొన్నారు

# పవర్ ప్లాంట్ ప్రతిపాదనను విరమించుకోవాలి

- లేనియెడల ప్రతిఘటన తప్పదు
- 11 నెలలుగా వెన్నెలవలస ఆదివాసులు చేస్తున్న పోరాటం ఎమ్మెల్యేకు కనబడటం లేదా
- పవర్ ప్లాంట్ వచ్చే నష్టాలను వివరించేందుకు బహిరంగ సభకు మేము సిద్ధం ..మీరు సిద్ధమా ?
- స్వలాభం కోసం వేలాది ఎకరాల భూములు నాశనం చేయొద్దు
- థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వాభయోగి



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్** : శ్రీకాకుళం జిల్లాలో థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేపడతామని ఏపీ జెన్కో అధికారులతో కలిసి ఎమ్మెల్యే కూన రవికుమార్ చేసిన ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని యెడల ఆదివాసులు ,రైతుల ప్రతిఘటన తప్పదని థర్మల్ పవర్ ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వాభయోగి అన్నారని. ఆమదాలవలస అమ్మ కల్యాణ మండపంలో ఆదివాసుల నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాల పట్ల చులకన భావంతో చూస్తూ ఎమ్మెల్యే మాట్లాడటం తగదని హితవు పలికారు. 11 నెలలుగా అవిశ్రాంతంగా వెన్నెలవలస పరిసర ప్రాంతంలో ఆదివాసీలు మైదాన ప్రాంత రైతాంగం కలిసి మా జీవితాలతో ఆట్లాడుకోవద్దని పోరాడుతున్న ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. వెన్నెలవలస గ్రామంలో పవర్ ప్లాంట్ నిర్మించవద్దని పవర్ ప్లాంట్ పేరుతో మా బతుకులు బుగ్గిపాలు చేయొద్దని పోరాడు తుంటే ఎవరో కొంతమంది అవగాహన లేని వాళ్ళు ఇక్కడ మాటాడుతున్నారని కూన రవికుమార్‌మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.పవర్ ప్లాంట్ వల్ల వచ్చే నష్టాలు ఏంటో మేము వివరిస్తాం రవికుమార్ బహిరంగ చర్చకు సిద్ధం కాగలరని సవాల్ విసిరారు. పవర్ ప్లాంట్ పేరుతో ఆదివాసి గ్రామాలకు వెళ్తే ఆదివాసీలంతా పెన్షన్ తీసుకోవడానికి కూడా నిరా కరించారని తమ గ్రామానికి రావద్దు అంటూ చేసిన పరాభవం రవికుమార్ సరిపోలేదా అని ప్రశ్నించారు.స్వలాభం కోసం వేలాది ఎకరాల భూములను తీసుకొని ప్రజలకు సర్వనాశనం చేసే థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం ఎన్ని ఉద్యోగాలు ఇస్తుందని ప్రశ్నించారు. ఈ ప్లాంట్ నిర్మాణం వల్ల సుమారు పదివేల ఎకరాల పంటలు వాటి మీద జీవనం సాగిస్తున్న 6000 కుటుంబాలు నాశనమవుతాయన్నారు.ఇదే జిల్లాలో సోంపేట కాకరపల్లి పోలాకి పరిసర ప్రాంతాల్లో పవర్ ప్లాంట్ కు వ్యతిరేకంగా పోరాడి ఆరుగురు అమరలై వందలాది మంది కేసులు పెట్టారు పవర్ ప్లాంట్ అక్కడ వద్దని ప్రజలు తన్ని తరి మిస్తే తీసుకొని వచ్చి ఆముదాలవలస నియోజకవర్గం సరు బుజ్జిలి బూర్జ మండలాల ప్రజలు నెత్తిన మీరు పెడతా మంటే ప్రజలు సహించరనున్నారు.ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి పవర్ ప్లాంట్ ప్రతిపాదన విరమించాలని ఇంకా ముందుగా ముందుకెళ్తే రాజకీయంగా ప్రజలు తగిన గుణపాఠం తప్పదని కాకరాపల్లి ,సోంపేట ఘటనలు మరలా పునరావృతం అవుతాయన్నారన్నారు.సంఘాలు పక్షాన ప్రజాసంఘాలు పర్యావరణ వేత్తలు హక్కుల సంఘాలు వామ పక్ష పార్టీలతో కలిసి థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు పోతుందన్నారుతక్షణమే ప్రతిపాదనను విరమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఫ్ జిల్లా అధ్యక్షులు బొత్స సంతు, మోహనరావు సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు, సవర లక్ష్మణరావు,సవర పోరాట కమిటీ సభ్యులు ,సవర మనోజ్, పోరాట కమిటీ సభ్యులుసవర. నగేష్, సవర సింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం

- శక్తి టీమ్ - 2 ఇంచార్జి ,ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ అమ్మాజీ




**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:**మహిళల రక్షణ కొరకు రూపొందించిన శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం వంటిందని శక్తి టీమ్ - 2 ఇంచార్జి ,ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ అమ్మాజీ అన్నారు. ఆమదాలవలస మండలం తొగరాం గ్రామంలో డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్ , ఫ్యాకల్టీ సమక్షంలో విద్యార్థుల కు మహిళలకు శక్తి యాప్ డౌన్లోడింగ్ దాని ఆవశ్యకత ఆన్లైన్ మోసాలు ,డ్రగ్స్ అవేర్న గుట్కా గంజాయి వంటి మత్తుపానీల వల్ల కలిగే అనర్థాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,శక్తి యాప్ ఉపయోగించడం ఎలా మొదలగు విషయాలు ,శక్తి యాప్ గూర్చి అవగాహన కల్పించారు.అందుబాటులోగల టోల్ ఫ్రీ నెంబర్ లు 100/112, 1098, 181, 1091, 1930, 1972,101 ,1073,1363,108 గూర్చి, అత్యవసర పరిస్థితి లో, ఎలా వినియోగించు కోవాలి, బాధితులు పోలీస్ రక్షణ ఎలా పొందాలి తదితర అంశాలు గూర్చి , పోక్సో యాక్ట్, బాల్య వివాహాలు, , మానవ అక్రమ రవాణా తదితర విషయాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అమ్మాజీ , పిసి దుర్గారావులు పాల్గొని ప్రతి మహిళ చరవాణి లో తప్పనిసరిగా శక్తి యాప్ కలిగి ఉండాలన్నారు.అనంతరం అక్కడి మహిళలతో శక్తి యాప్ డౌన్లోడింగ్ చేశార.,అనంతరం విద్యార్థులు కి క్రమశిక్షణ తప్పని సరి అని ఎటువంటి వెసనాలకి లోబడి కావద్దని, అలా ఎవరైనా గంజాయి, కైని ,గుట్కా వంటివి అమ్మిన, లేదా వ్యసనాలకు బానిసైనట్లయితే 1972 హెల్ప్ లైన్ నెంబర్ కి సమాచారం ఇవ్వమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు 250మంది డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు , ఫాకల్టీ పాల్గొన్నారు

## క్షణం క్షణం ..భయం భయం

- కొంచాడ గ్రామంలో పిచ్చికుక్కల స్వైర విహారం
- కుక్క కాటుకు మృతి చెందిన 40 గొర్రె పిల్లలు
- లబోదిబోమంటున్న గొర్రెల కాపరి
- సుమారు 3 లక్షల నష్టం వాటిల్లిందంటూ ఆవేదన



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్** :పొందూరు మండలం కొంచాడ గ్రామంలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.ఇష్టానుసారంగా గుంపులు గుంపులుగా సంచరిస్తూ గ్రామస్తులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. సోమవారం నాడు గురమాన రమణ ,గురమాన గౌరీ లకు చెందిన 42 గొర్రె పిల్లలు కుక్కలు కాటు వేసి దాడి చేయడంతో మృతి చెందాయి. దీంతో గొర్రెల కాపరి లబోదిబోమంటున్నారు. సుమారు 3 లక్షల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక దిక్కుతోచని పరిస్థితిలో కన్నీరుమున్నీరు అవుతున్నారు. గురమాన రమణ కుమారుడు ఈ మధ్య కాలంలోనే స్వర్గస్తులైయారు. దీంతో తన కుమారుడు కూడా లేకపోవడంతో గొర్రెలు కాస్తూ జీవనం సాగిస్తున్నారు. తనకు జీవనాధారమైన గొర్రెలు మృతి చెందడంతో ప్రభుత్వమే తనను ఆదుకోవాలని ఆర్థిక సహాయం అందజేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ , మహారాజా మార్కెట్ , అంబేద్కర్ జంక్షన్,రాపాక వంటి ప్రధాన కూడళ్ల వద్ద గుంపులు గుంపులుగా ఉంటూ వాహనదారులు , బాటసారులపై దాడికి పాల్పడుతున్నాయి. గతంలో ఎంతో మందిపై దాడి చేసిన ఘటనలు ఉన్నాయి. ఎంత మొర పెట్టుకున్న అధికారులు చోద్యం చూస్తున్నట్లు చూస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి తమను కాపాడాలని కొంచాడ గ్రామస్తులతో పాటు పొందూరు పట్టణ నివాసులు కోరుతున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికే 'ప్రజాదర్బార్':ఎమ్మెల్యే వసంత




**జి.కొండూరు:( డిసెంబర్ 02, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంగళవారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ,జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా, ఎన్టీఆర్ జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలనకు ప్రజాదర్బారు దర్పణం పడుతుందన్నారు. జవాబుదారీతనంతో ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఇక్కడ అర్జీలు సమర్పించే ప్రతి సమస్య పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం (పి.జి.ఆర్.ఎస్)లో నమోదు చేసి ఆయా శాఖలకు పంపుతామని పేర్కొన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో ఆయా సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు.అలాగే ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం కోసం అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే వసంత తెలిపారు.అలాగే మైలవరం%ఎ%నియోజకవర్గంను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే వసంత తెలిపారు. ఈ సందర్భంగానే జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందరూ నియోజకవర్గాని విచ్చేసి గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అధికారులు కూడా సమస్యలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యతతో వ్యవహరించాలన్నారు. సమస్యలను పరిష్కారం చేయాలని కాకుంటే ఎందుకు పరిష్కరించలేక పోతున్నామో అర్జీ దారునికి వివరించాలన్నారు. ఏమైనా కోర్టు కేసులు వున్నాయా? వివాదాలు వున్నాయా? మరేమైనా కారణాలు ఉంటే వారికి తెలపాలని అన్నారు. అర్జీ దారుల సమయాన్ని వృధా చేయకూడదన్నారు. పి.జి.ఆర్.ఎస్ వస్తున్న ఫిర్యాదులపై ఖచ్చితంగా పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వంపై, పని చేసే అధికారులపై, ముఖ్యంగా గవరెన్స్ పై నమ్మకం కలుగుతుం దన్నారు.అలాగే జిల్లా అధికారులు కూడా అందుబాటులో ఉండటంతో వారి పరిధిలోని దీర్ఘకాలిక సమస్యలు కూడా వెంటనే పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రెడ్డిగూడెం, జి.కొండూరు, మైలవరంలో ప్రజాదర్బారు నిర్వహించామని, ఇకపై క్రమం తప్పకుండా ప్రతివారంలో ఒక రోజు ప్రజా దర్బారు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం కూడా ప్రతి అర్జీదారునితో బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు.మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి 600 మంది అర్జీలు సమర్పించారన్నారు.ఇందులో ప్రధానంగా రెవెన్యూకు సంబం ధించిన దీర్ఘకాలిక సమస్యలు, ఇళ్లస్థలాలు, దివ్యంగుల ధ్రువీ కరణ పత్రాలు, కొండపల్లి మున్సిపాలిటీలో ప్రధాన రహదారి విస్తరణపై అఖిలపక్షం ఆధ్వర్యంలో, సంక్షేమ పథకాల వర్తింపు తదితర సమస్యలపై అర్జీలను సమర్పించారన్నారు.ఈ కార్యక్ర మంలో మైలవరం నియోజకవర్గ జన సేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# మార్టూరు, యద్దనపూడిలో ఆర్డీవో విస్తృత పర్యటన

**విధుల్లో అలసత్వం సహించం**

**ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలి**


**ఆర్డీవో గ్లోరియా హెచ్చరిక**

**బాపట్ల డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా రెవెన్యూ యంత్రాంగం పనితీరును మరింత బలపర్చేందుకు ఆర్డీవో పి.గ్లోరియా మంగళవారం మార్టూరు, యద్దనపూడి మండలాల్లో విస్తృత పర్యటన నిర్వహించారు. మార్టూరు తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆర్డీవో, దిత్వా తుఫాన్ పరిస్థితులు, పి.జి.ఆర్.ఎస్, రీసర్వే మరియు మండలానికి సంబంధించిన సమస్యలపై విపులంగా చర్చించారు. సిబ్బందితో ఆర్డీవో మాట్లాడుతూ విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం అస్సలు సహించం. ప్రజలకు అందుబాటులో ఉండటం, సమస్యలు విన్న వెంటనే స్పందించడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని సిబ్బందికి స్పష్టం చేశారు. ప్రజల పనులను త్వరితగతిన పూర్తి చేస్తేనే రెవెన్యూ శాఖపై నమ్మకం పెరుగుతుందని ఆమె చెప్పారు. తదుపరి యద్దనపూడి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో పరిశీలించి సిబ్బందితో సమావేశమయ్యారు. గ్రామస్థాయిలో వీఆర్వోలు, ఆర్ఐలు, తహశీల్దార్లు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండి, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో చురుకుదనాన్ని ప్రదర్శించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నమోదైన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మార్టూరు-యద్దనపూడి మండలాల్లో ఆర్డీవో పర్యటన సందర్భంగా రెవెన్యూ శాఖ పనితీరుని మరింత బలోపేతం చేయడానికి అవసరమైన అంశాలను ఆర్డీవో గ్లోరియా పునశ్చరణ చేయడం, సిబ్బందికి మార్గనిర్దేశం చేయడం విశేషం.



# మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత





**జి.కొండూరు:( డిసెంబర్ 02, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నూతనంగా ఎన్నికైన కొండపల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికల కార్యక్రమంలో పాల్గొని, వాళ్లని అభినందించారు. ఈ ఎన్నికలు కొండపల్లి పురపాలిక కో- ఆప్షన్ ఎన్నికను పురపాలిక కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. చైర్మన్ చిట్టిబాబు, ఇన్చార్జి కమిషనర్ వెంకటరత్నం ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ నుంచి మాబు సుభానీ, జనసేన పార్టీ నుంచి యర్రంశెట్టి సాంబశివరావు (నాని), బీజేపీ నుంచి షేక్ నగీనా ఇప్పటికే నామినేషన్లు సమర్పించి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కూటమిలో భాగంగా ఈ ముగ్గురికి ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ రాష్ట్ర ప్రగతికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుందన్నారు.కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించాలని కో ఆప్షన్ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంఛార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మాదక ద్రవ్యాల గ్యాంగ్ లను అరికట్టాలి...

**సిపిఎం నాయకులు**

**ఉదయగిరి డిసెంబర్2( ప్రజా జ్యోతి న్యూస్,వెంకట్):** నెల్లూరు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి మాదకద్రవ్యాల గ్యాంగ్ ను అరికట్టాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం కామ్రేడ్ పెంచలయ్య హత్యకు నిరసనగా పార్టీ జిల్లా బంద్ ప్రకటించిన నేపథ్యంలో ఉదయగిరిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ట్యాంక్ బండ్ మీదుగా నిరసన ప్రదర్శన చేస్తూ పంచాయతీ బస్టాండు కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ ప్రశాంతతకు, రాజకీయ చైతన్యానికి, దానధర్మాలకు, వైద్యానికి విద్యకు , ఉద్యమాలకు మారుపేరైన నెల్లూరు జిల్లా ఇప్పుడు గంజాయి మాదకద్ర గల హత్యలతో దొంగతనాలు దోపిడీలతో రాష్ట్ర వ్యాప్తంగా వార్తల్లోకి ఎక్కిందన్నారు. పొట్టి శ్రీరాములు పుట్టిన ఈ గడ్డపై ఉద్యమ నాయకులను తీవ్రంగా హత్య చేయటం ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం గంజాయిలను ప్రోత్సహిస్తుంది యువతను తప్పుదారి పట్టిస్తుంది అని చెప్పిన ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన ఈ పెద్దమనిషి చేసింది ఏమిటి అని ప్రశ్నించారు. ఇంత అధికారి యంత్రాంగా ఉండి ప్రభుత్వం గంజాయిని అరికట్టలైపోవడం చేతకానితనమా లేకపోతే గంజాయి మాఫియాతో చేతులు కలపటం అనేది అర్థం కావడం లేదని పోలీసులను కూడా కత్తులతో పొడిచి గాయ పరిచే స్థాయికి ఎదిగారంటే వారికి రాజకీయ అండదండలు కచ్చితంగా ఉండి తీరాలని అన్నారు. ప్రభుత్వం ఈ విధంగా పై అత్యవసరంగా స్పందించి నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయాలని అలాగే జిల్లాలో గంజాయి విక్రయాలపై గంజాయి మాఫియాపై ఒక పాదం మోపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోడెర్ రమణయ్య, నాయకులు షేక్ నాయబ్, ఫరీద్దీన్, కామాక్షమ్మ, ఎంపీటీసీ కాకు విజయ, స్థానికులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# గంజాయి నిల్వఉంచిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న వన్ టౌన్ సిఐ మనోహర్



**గుంతకల్లు డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ ఆదేశాల మేరకు, ఇటీవల రోజుల్లో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థా లపై ప్రత్యేక నిఘా కొనసాగించబడుతున్నది.అందులో భాగంగా మంగళవారం గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ బి.మనోహర్ సిబ్బందితో కలిసి అందిన పక్కా సమాచారంపై రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే హాస్పిటల్ వెనుక భాగంలో దాడులు నిర్వహించారు.ఈ ప్రాంతంలో కొంతమంది వ్యక్తు లు గంజాయి నిల్వ ఉంచి అమ్మడానికి ప్రయత్నిస్తున్నా రనే సమాచారాన్ని ఆధారంగా చేసుకొని చేసిన దాడులలో మొత్తం 2.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకోబడింది. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐ మనోహర్ మాట్లాడుతూ మీ పరిసరాల్లో ఇలాంటి అసాంఘిక/మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యక్రమాలు ఎక్కడైనా జరుగుతున్నట్ల యితే,వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని,ప్రజలు ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి అనారోగ్యపాలు కాకుం డా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనేవారి మీద కఠిన చర్యలు తీసుకోబడును తెలిపారు.

# పామిడి CHCలో ఉచిత హెర్నియా శస్త్రచికిత్స విజయవంతం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** గుత్తి ప్రాంతానికి చెందిన పి. రామాంజనేయులు (67) గత మూడు సంవత్సరాలుగా ఎడమ ఇంగ్వైనల్ హెర్నియాతో బాధపడుతూ తీవ్రమైన అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేక శస్త్రచికిత్స చేయించుకోలేక పోయిన ఆయనకు NTR వైద్యసేవ పథకం ఆశగా మారింది. ఈ పథకం ద్వారా పామిడి కమ్యూ నిటీ హెల్త్ సెంటర్‌లో పూర్తిగా ఉచితంగా చికిత్స పొందే అవకాశం లభించింది.పామిడి CHCలో పనిచేస్తున్న వైద్యుల బృందం ఎ డా. కమలాధర్, డా. ఎల్లప్ప, డా. వైయస్సార్ సమన్వయంతో ఎడమ ఇంగ్వైనల్ హెర్నియా రిపేర్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని వైద్యులు వెల్లడించారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా. జి. శివ కార్తిక్ రెడ్డి మాట్లా డుతూ,"NTR వైద్యసేవ పథకం గ్రామీణ పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు రూపొందించబడింది. మా ఆసుపత్రిలో అనేక శస్త్రచికిత్సలు ఉచితంగా విజయవంతంగా జరుగుతున్నాయి. మరింత మంది రోగులు ఈ పథకం ద్వారా లాభపడాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.ఉచితంగా, నాణ్యమైన చికిత్స అందించిన CHC వైద్యుల సేవలను రోగి కుటుంబ సభ్యులు అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.


# గుంతకల్లు ఎన్జీవో నూతన కమిటీ ఎంపిక

**గుంతకల్లు అసోసియేషన్ అధ్యక్షులుగా సంపూర్ణ ఎస్తేర్**




**గుంతకల్లు డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ఎన్జీవోస్ అసోసియేషన్ నూతన కమిటీ మంగళవారం ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమమునకు ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్య క్షులు శ్రీ మాధవ్,జిల్లా అధ్యక్షు లు చంద్రశేఖర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా ఉమెన్స్ వింగ్ చైర్మన్ జమీలా హాజరైనా రు. గుంతకల్లు ఎన్జీవోస్ అసోసి యేషన్ అధ్యక్షులుగా సంపూర్ణ ఎస్తేర్, కార్యదర్శిగా చాంద్ బాషా, ఉపాధ్య క్షులుగా డాక్టర్ జయవర్ధన్ రెడ్డి, వీఆర్వో టి.కృష్ణ తదితరులు ఎన్నిక య్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ఉద్యోగులు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా పని చేస్తామని, ఈ పదివి బరువు కాదు, ఇదొక బాధ్యతగా పనిచేస్తామని ప్రమాణం చేశారు.

# కసాపురం ఆలయం అభివృద్ధి పనులను పరిశీలించిన గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి అభివృద్ధి పనులను మరియు నేడు జరగబోయే భూమి పూజ కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లు మంగళవారం గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పరిశీలించారు. నారాయణస్వామి మాట్లాడుతూ ఎక్కడెక్కడ నుంచో ఈ మహోన్నత కార్యక్రమాన్ని వీక్షించడానికి వచ్చే ఆంజనేయ స్వామి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుడి ప్రధాన మార్గ రహదారి 80 అడుగుల విస్తీర్ణ పనులను గుంతకల్లు శాసనసభ్యులకు గుమ్మనూరు జయరాం దేవాలయాన్ని ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రసిద్ధి చెందిన తిరుమల, శ్రీశైలం,మంత్రాల యం,దేవాలయాల లాగా అభివృద్ధి చేయాలని సంక ల్పంతో దాతలను,అధికారు లను అనునిత్యం మమేకమై అభివృద్ధి పనులను ముందు కు తీసుకుపోతున్నామని గుమ్మనూరు నారాయణ స్వామి తెలిపారు.

## డిగ్రీ విద్యార్థుల ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ.....




**ఉదయగిరి డిసెంబర్ 2 ( ప్రజా జ్యోతి న్యూస్ వెంకట్) :** ఉదయగిరి లోని మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రభుత్వా డిగ్రీ కళాశాల విద్యార్థులు , అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిగ్రీ కళాశాల నుంచి రంగనాయకుల స్వామి దేవాలయం మెయిన్ బజార్ నుండి ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ ర్యాలీ చేరుకుంది. "ఎయిడ్స్ నివారణ మన బాధ్యత", "జాగ్రత్త రక్షణ" వంటి నినాదాలతో అవగాహన కల్పించారు. ర్యాలీ ముగిసిన తర్వాత విద్యార్థులు సిబ్బంది కలిసి బస్టాండ్ లో మానవహారం ఏర్పాటు చేసి ఎయిడ్స్ పై అపోహలను ప్రజల నుంచి తొలగించే విధంగా సందేశాన్ని ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గారు నారాయణస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగుతున్న విపిఆర్ నేత్ర..





**ఉదయగిరి డిసెంబర్ 2( ప్రజా జ్యోతి న్యూస్,వెంకట్):** ఉదయగిరి మండలం వెంగళరావు నగర్ లో విపిఆర్ నేత్ర శిబిరం మంగళవారం కూడా తెలుగుదేశం పార్టీ నాయకుడు నన్నెమ్మ గారి కాలేషా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. 278 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 170 కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు నువ్వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజల సమస్యలు తమ సమస్యగా ఉదయగిరి నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు ఉచితంగా నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. విపిఆర్ నేత్ర అనే కార్యక్రమం జర్మనీ టెక్నాలజీతో కూడిన పరికరాలు తీసుకోని వచ్చి పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి వేమిరెడ్డి అని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని అన్నారు .ఈ కార్యక్రమంలో నన్నెమ్మ గారి అల్తాఫ్, వివేక్, అక్బర్, హరీష్, వారిష్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మాల దీక్ష విరమణ ర్యాలీని జండా ఊపి ప్రారంభించిన గుమ్మనూరు నారాయణ స్వామి.



**గుంతకల్లు డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి మాల వేసిన స్వాములు మంగళవా రం పట్టణంలో బళ్లారి రోడ్డు హనుమాన్ సర్కిల్ నుండి కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం వరకు 45 రోజులు కఠోర దీక్షను పాటించి ఆంజనేయ స్వామి భక్తులు ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొని జండా ఊపి ర్యాలీని ప్రారంభిం చారు. కసాపురం గ్రామం శ్రీ నేట్టీ కంటి ఆంజనేయస్వామి దేవా లయానికి చేరుకునే వరకు భక్తుల కోసం దాతలు అన్నదా న కార్యక్రమాలు,తీర్థ ప్రసాదా లు ఏర్పాటు చేశారు, గుమ్మనూరు నారాయణ స్వామి వారితో పాటు ర్యాలీ లో పాల్గొని వారికి అన్నదానం అన్న ప్రసాదాలను అందించా రు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామన్న చౌదరి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ తలారి మస్తానప్ప,రాయల్ వెంకటేష్, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, స్వామి మాల వేసిన కుటుంబ సభ్యులు మరియు కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.




# పెంచలయ్య హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. సిపిఎం




**పోదూరు, డిసెంబర్ 2,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** రాష్ట్రంలో గంజాయిని ఉక్కు పాదంతో పని చేస్తామని రాష్ట్ర హెూంశాఖ, పోలీసులు చెబుతున్నారు కానీ మరోవైపు గంజాయి మాఫియా ముఠాల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని సిపిఎం పార్టీ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్ అన్నారు. దానికి పరాకాష్టగా నెల్లూరు జిల్లాలో ప్రజా కళాకారుడు, సిపిఎం కార్యకర్త కే పెంచలయ్య హత్యోదంతమే రాష్ట్ర ప్రభుత్వం పరాకాష్టగా గుర్తించాల న్నారు. మంగళవారం పెనుగొండ వచ్చిన సందర్భంగా కాలేజీ సెంటర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చెబుతున్న దానికి భిన్నంగా సంఘటనలు జరుగుతున్నాయని నెల్లూరు లోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రజా కళాకారుడు కే పెంచలయ్య తన కళారూపాలతో చైతన్య పరుస్తూ గంజాయి మత్తుమందులతో కుటుంబాలు నాశనం కారాదని పట్టుదలతో పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గంజాయిని అంతం చేయాలని చురుకుగా పనిచేస్తున్న పెంచలయ్యను వెంటాడి వేటాడి అత్యంత దారు ణంగా క్రూరంగా కన్న బిడ్డల ముందే కత్తులతో నరికి చంపడం రాష్ట్ర ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగించిందని అన్నారు. పెంచలయ్య హంతకులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రజల్లో నమ్మకం కలిగించాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిని గంజాయి మాఫియా ము ఠాలను అరికట్టడంలో, అంతం చేయడంలో పట్టుదల ప్రదర్శిం చాలని డిమాండ్ చేశారు. అత్యంత నిరుపేద దళిత కుటుంబం అయినా పెంచలయ్య కు భార్యతో పాటు ఇద్దరు చదువుతున్న పిల్లలు ఉన్నారని, ఆ కుటుంబానికి కనీసం రూ. 50 లక్షల ఆర్థిక సహాయం, ఆరు ఎకరాల భూమి, ఒక ఇల్లు సహకారంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆ కుటుంబాన్ని సందర్శించి వారికి భరోసా కల్పిస్తారని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎస్ వెంకటేశ్వరరావు, కె.క్రాంతి బాబు, ఆంజనేయులు, శీలం ఏసు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అప్పుల కుంపటి

**అప్పుల్లో దేశంలోని నెంబర్ 1**
**రోజువారి అప్పు 466 కోట్లు**
**సంపద సృష్టి అంటే ఈదేనా బాబు గారు**
**వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**



**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 02 ప్రజా జ్యోతి :** రాష్ట్రం అప్పుల కుంపటి చంద్రబాబు 18 నెలల్లో చేసిన అప్పు 2 లక్షల 51 వేల కోట్లు.. గంటకు 20 కోట్లు.రోజుకు 466 కోట్లు అప్పుల్లో దేశంలోనే టాప్ నిలిచిన ఆంధ్రప్రదేశ్. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ.నాయకత్వం ఇదేనా విజన్ బాబు గారు.అవినీతి పునాదులపై అమరావతి.ప్రభుత్వం అప్పులు తెచ్చి రాజధాని కోసం మూడు లక్షల కోట్లు ఖర్చు పెడితే అందులో సగభాగం కైంకర్యాలకే సరిపోతుందన్నమాట.బలమైన ఆధారాలు, అనుమానాలతో వస్తున్న ఈ విమర్శకు ప్రభుత్వం ముఖం సాటేస్తున్నది కనుకనే పెద్ద ఎత్తున అవినీతి జరుగుతు న్నదని జనం నమ్ముతున్నారు.ఇక రాష్ట్ర అభివృద్ధి ఓ ఎండ మావేనా పాలకుల నిర్లక్ష్యం..అన్ని ప్రాంతాల అభివృద్ధికి శాపం. బాబు గారి పాలనలో నెలకు7 వేల కోట్ల రూపా యలు చంద్రబాబు దోచుకు తింటున్నారు. అమరావతి నిర్మాణం కమిషన్ల కోసమే బాబుగారు దోపిడీ వేలకోట్ల ప్రభుత్వ సంపదను దోచుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్న చంద్రబాబు తనయుడు లోకేశ్ బాబు. ఆనాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు గత ఐదేళ్లలో రెండు సంవత్సరాలు కరోనా గడిసిపోగా మిగిలిన మూడు సంవత్సరాలు ఎంతో అభివృద్ధి చేసి నవరత్నాలు కాకుండా మరిన్ని సంక్షేమాలు ప్రజలకు అందించి ఐదేళ్లలో చేసిన అప్పు 3 20వేల కోట్లు ప్రజలకు నేరుగా వారి అకౌంట్లో వేసిన డబ్బు 3 లక్షల కోట్లు మరి ఆనాడు అన్ని సంక్షేమాలిచ్చి అంత అభివృద్ధి చేస్తున్న. ఆంధ్ర రాష్ట్రం శ్రీలంక అవుతున్నది అని గగ్గోలు పెట్టిన పచ్చ మీడియా తెలుగుదేశం నాయకులు ఈరోజు గంటకు 20 కోట్లు చొప్పున రోజుకి 466 కోట్లు చొప్పున అప్పు చేస్తుంటే ఏమెగాని నోరుమెరపరు పచ్చ తమ్ముళ్లు పచ్చ పత్రికలు ఇది కూటమి ప్రభుత్వ సంపద సృష్టి. జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తుంటే నోరెళ్లబెట్టి అబద్ధాల రాతలతో అబద్ధాల మాటలతో తన ఛానల్ ద్వారా ప్రజలకు చెవుల్లో విషయం పోసినారు మరి ఈరోజు ఇంత అప్పు తెస్తూ పరిపాలన జరుగుతున్న పచ్చ టీవీ ఛానల్ అయితేనేమి పచ్చ పత్రికలు అయితేనేమి బాబు గారు ఏదో సాధించినట్టు చెప్పుకుంటూ డప్పు కొడుతున్నారు కూటమి ప్రభుత్వనికి. సంపద సృష్టి అంటే పాపం ప్రజలు మేము బాగుపడతాం కదా అనుకున్నారు అది నారా వారు మాత్రమే బాగుపడతారని ఈరోజు తెలిసి వస్తున్నది ప్రజలకు. వీటన్నిటికీ కూడా లెక్క కట్టే రోజులు తప్పకుండా వస్తాయి ఆ రోజు బాబు గారు చేసిన అవినీతి బట్టబయలు అవుతుంది ఆరోజు తప్పక మూల్యం చెల్లించక తప్పదు కూటమి నాయకులు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ కుటమి ప్రభుత్వం పై మండిపడ్డారు.

## ఎస్జిటి ఖాళీలన్ని భర్తీ చేయాలి

### -యుటిఎఫ్ కడప జిల్లా శాఖ వినతి




**బద్వేల్ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్) :** అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల ద్వారా ఉమ్మడి జిల్లాలోని ఎస్జిటి ఖాళీలనన్నింటిని భర్తీ చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. మంగళవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ శంషుద్దీన్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. 1ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయ బదిలీల చట్టం తీసుకువచ్చి బదిలీలు జరిపి ఐదు నెలల పూర్తయినప్పటికీ రిలీవర్ లేని కారణంగా పాత పాఠశాలల్లోనే కొనసాగించడం వల్ల బదిలీ పొందిన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించుకోవడానికి అవకాశం కల్పించినప్పటికీ జిల్లాలో 200 మంది ఎస్జిటి ఉపాధ్యాయుల అవసరం ఉన్న కూడా 40 పైచిలుకు మాత్రమే భర్తీ చేయడం వలన మిగిలిన ఉపాధ్యాయులు పాత స్థానాల్లోనే కొనసాగవలసి వస్తున్నది. స్కూల్ అసిస్టెంట్ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నట్లుగానే ఎస్జీటీ పోస్టులన్నింటినీ కూడా భర్తీ చేయవలసిందిగా డీఈఓ ను కోరారు. లేనిపక్షంలో ఉద్యమ బాట పట్టవలసి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, ప్రకాష్ బాబు, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లలో దృష్టి మరల్చి దొంగతనాలు అంతర్ రాష్ట్ర నిందితురాలు అరెస్ట్

### 15 లక్షల బంగారం స్వాధీనం

### వివరాలు వెల్లడించిన ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్




**బాపట్ల డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో బస్టాండ్‌లలో దృష్టి మరల్చి మహిళల పర్సులు, బంగారు ఆభరణాలు దొంగిలిస్తున్న అంతర్ రాష్ట్ర నిందితురాలిని బాపట్ల జిల్లా ఇంకొల్లు పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలైన కర్రెద్దుల లలిత, అలియాస్ లిల్లీ (41), వైకుంటపురం, కావలి టౌన్, ఎస్.పీ.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, వద్ద నుండి మొత్తం 15 లక్షల విలువగల 136 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసినట్లు బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇటీవల బాహ్యజిల్లాల సహా బాపట్ల జిల్లాలో బస్టాండ్‌ల్లో వరుస దొంగతనాలు పెరగడంతో, ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఎమ్.డి. మోయిన్ పర్యవేక్షణలో, ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య, ఎస్ఐ జి. సురేష్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు సీసీ కెమెరా ఆధారంగా నిందితురాలి కదలికలను గుర్తించి, 02.12.2025 ఉదయం 11 గంటలకు ఇంకొల్లు ఆర్టీసీ బస్టాండ్ వద్ద అరెస్ట్ చేశారు. విచారణలో ఇంకొల్లు, అద్దంకి, నరసరావుపేట, తుని పరిధుల్లో ఐదు దొంగతనాలకు సంబంధమున్నట్లు తేలింది. నిందితురాలు రద్దీ ప్రాంతాల్లో మహిళల సంచులను గమనిస్తూ, దృష్టి మరల్చి పర్సులు, ఆభరణాలు జాగ్రత్తగా అపహరించి అక్కడినుండి చాకచక్యంగా తప్పించుకునేది. ఆంధ్రప్రదేశ్%-%తెలంగాణల్లో మొత్తం 17 గత కేసులు (ఏపీ%-%14, తెలంగాణ%-%3) నమోదు కాగా, గతంలో 2020లో వరంగల్ పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. దీనిలో అత్యుత్తమ పాత్ర పోషించిన ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య, ఎస్ఐ జి. సురేష్, హెడ్ కానిస్టేబుళ్లు బి.అచ్చయ్య, జి.ప్రసాద్, కానిస్టేబుళ్లు సి.హెచ్. రత్నరాజు, ఎ. రామి రెడ్డి, బి. బాలచంద్ర, మహిళా కానిస్టేబుల్ ఆర్. నాగలక్ష్మిలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డులు అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎమ్.డి. మోయిన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కూన రవికుమార్ ను విమర్శించే స్థాయి నీకు లేదు

- కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమ పద్ధతిలో అమలు చేస్తోంది
- క్షేత్రస్థాయిలో కూటమి ప్రభుత్వంపై ప్రజాదరణ పెరుగుతోంది
- ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అవాకులు ,చవాకులు
- సంబంధం లేని విషయాల్లో తప్పుడు ఆరోపణలు చేయడం తగదు
- ప్రజాస్వామ్య బద్దంగానే లిక్కర్ షాపులు కేటాయింపు
- టీడీపీ శ్రీకాకుళం జిల్లా అధికార ప్రతినిధి మొదలవలస రమేష్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ పై వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి చింతాడ రవికుమార్ తప్పుడు ఆరోపణలు చేయడం పై జిల్లా టీడీపీ నేతలు మండిపడ్డారు. ఈ మేరకు ఆమదాలవలస టీడీపీ కార్యాలయంలో మంగళవారం నాడు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రీకాకుళం జిల్లా అధికార ప్రతినిధి మొదలవలస రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రవికుమార్ ను విమర్శించే స్థాయి నీకు లేదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరాధారమైన ఆధారాలు , అవాస్తవాలతో తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. రోజు రోజుకు కూటమి ప్రభుత్వం పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలకు వైసీపీ నేతలు సిద్ధమయ్యారన్నారు. అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది వ్యవధిలోనే ఎన్నో పనులకు శ్రీకారం చుట్టుందన్నారు. క్రమ పద్ధతిలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమాన్ని ప్రజల గడప వద్దకే అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. లిక్కర్ షాపులా వ్యవహారంలో ఎమ్మెల్యే బంధువులకు కానీ , ఎమ్మెల్యే కు కానీ ఎటువంటి సంబంధం లేదని , ఎటువంటి లబ్ది వారు పొందలేదని స్పష్టం చేశారు . నిబంధనలను అనుసరిస్తూ ప్రజాస్వామ్య బద్దంగానే లిక్కర్ షాపులు కేటాయించడం ,వేలం పాట జరిగిందన్నారు. కూన రవికుమార్ కు కల్తీ మద్యానికి అసలు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. అవినీతి ,దౌర్జన్యాలకు కేరాఫ్ గా వైసిపి పార్టీ నిలుస్తుందన్నారు. ఇసుక దందా నడిపించి కోట్ల రూపాయల్లో వైసిపి నాయకులు సొమ్ము పోగు చేసుకున్నారని అప్పుడు ఎక్కడ ఉన్నావు చింతాడ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చార్మెన్ తమ్మినేని గీత విద్యాసాగర్ , పట్టణ టిడిపి అధ్యక్షులు ఎస్ మురళీ , కృష్ణాపురం పి. ఎ.సి.ఎస్ అధ్యక్షురాలు సిమ్మ మాధవి , మండల టిడిపి అధ్యక్షులు నూకరాజు , కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ , టిడిపి నాయకులు సునీత , గురయ్యా , అప్పారావు ,వై శ్రీదేవి ,కె అమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఐక్యతకు నిదర్శనంగా జంబులబండ ఆత్మీయ సమావేశం

**గుడిబండ, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** మడకశిర నియోజకవర్గ మాల మహానాడు ఆధ్వర్యంలో గుడిబండ మండలం జంబులబండ గ్రామంలో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. అనంతపురం జిల్లా మరియు సత్యసాయి జిల్లాల నుండి మాల సంఘ నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కళాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సభకు మడకశిర నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షత వహించగా, అనంతపురం జిల్లా అధ్యక్షుడు సుగామంచి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చియ్యేడు రాము, అనంతపురం నగర అధ్యక్షుడు సత్యనారాయణ, సత్యసాయి జిల్లా మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు సి. తిప్పేస్వామి, రాళ్లపల్లి సర్పంచ్ యస్.డి. లక్ష్మీనారాయణ, టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, మాజి ఎంపిటిసి నంజుండేశ్వరప్ప, అమరాపురం మండల ప్రధాన కార్యదర్శి సి. నాగరాజు, గుడిబండ మండల మాజి అధ్యక్షులు ఆర్. తిప్పేస్వామి, శివకుమార్, ప్రధాన కార్యదర్శి టి. గోవిందరాజు, మడకశిర మండల అధ్యక్షుడు మాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి మాల గంగాధర్, రోళ్ళ మండల అధ్యక్షుడు ఓబళేశప్ప, ఉపాధ్యక్షుడు లక్ష్మికాంత్, కార్యదర్శి హనుమంతరాయప్ప, అగళి మండల మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు నరసింహామూర్తి, సలహాదారులు అడ్వకేట్ యస్.జె. శ్రీనివాస్, మడకశిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు హళ్ళికెర జగన్నాథ ప్రసాద్, ఊరుముల కళాకారులు హలుకూరు కృష్ణమూర్తి, జవనడుకు జయరామప్ప, నాగేంద్ర, గంగాధర్, కాచికుంట రామకృష్ణ, అగళి శ్రీనివాస్, హనుమంతరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2013 నుండి సేవలందిస్తున్న మడకశిర నియోజకవర్గ పాత మాల మహానాడు కమిటీకి జిల్లా నాయకత్వం సమక్షంలో అన్ని మండలాల కార్యవర్గ సభ్యుల సమ్మతితో తిరిగి ఆమోదం లభించింది. ఈ కమిటీ గతంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రజల హక్కుల సాధనకు కృషి చేయాలని తీర్మానించారు.అమరాపురం, గుడిబండ, రోళ్ళ, అగళి, మడకశిర మండలాల నుండి మాల కుటుంబాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సమావేశం మాలల ఐక్యతకు, సామూహిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు.

# తెలుగు గంగ సబ్సిడీ రిజర్వాయర్ లో జల హారతి ఇచ్చిన - ఎమ్మెల్యే పుట్టా

**దువ్వూరు, డిసెంబర్ 02 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలోని తెలుగు గంగ సబ్సిడీ రిజర్వాయర్ 1 ,2 బ్రహ్మం సాగర్ పూర్తిస్థాయిలో నిండడంతో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జల హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మాణం నుండి ఎన్నడూ కూడా లేని విధంగా నేడు ప్రాజెక్టుల్లో నీటిని నిలువ ఉంచడం జరిగింది.ఎస్ఆర్ 1, ఎస్ఆర్ 2, బ్రహ్మం సాగర్ రిజర్వాయర్లలో ఊహించని విధంగా నీటిని నిలువ ఉంచాం.ఎస్ ఆర్ వన్ రిజర్వాయర్లో గతంలో 1.3 టిఎంసి మాత్రమే నిల్వ ఉంచేవారు.. నేడు 2.1 టియంసి ల నీటిని నిల్వ ఉంచడం జరిగింది.బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ ఎన్నడూ లేని విధంగా లో 17.2 టిఎంసిల నీటిని నిల్వ ఉంచాము.తెలుగు గంగ సబ్సిడరీ రిజర్వాయర్ 2 లో కూడా 2 టీఎంసీల నీటిని నిల్వ ఉంచాం.ప్రస్తుతం ఉన్న నిల్వలు మరో రెండు సంవత్సరాలు వర్షాలు లేకపోయినా మైదుకూరు నియోజకవర్గం లోని అన్ని చెరువులకు నీటిని విడుదల చేయవచ్చు తాగునీటికి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదు.ఒక సంవత్సర కాలానికి 1 టీఎంసీ మాత్రమే నియోజకవర్గం ప్రజల అవసరాలకు సరిపోతుంది.. 2.5 ఏంసిల నీరు అదనంగా నేడు నిల్వ ఉంచడం జరిగింది.నీలాపురం గ్రామంలో పొలాల్లో ఊటలు వస్తున్నాయని నీటిని నిలబెట్టేశాం.. ఇది నేటి కూటమి ప్రభుత్వం ఘనత ప్రజలు గమనించాలన్నారు.మైదుకూరు మున్సిపాలిటీలో ఎన్నికల సమయంలో తాగేందుకు నీరు లేక ప్రజల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఆనాడు పాలకులు ముందుచూపుతో నీటిని నిల్వ ఉంచుంటే ప్రజలు ఇబ్బంది పడేవారు కాదు..పాలకుడికి ముందు చూపు ముఖ్యం.చరిత్రలో ఇంత స్థాయిలో నీటిని నిల్వ ఉంచడం ఎప్పుడూ జరగలేదని ప్రజలే చెబుతున్నారు.రిజర్వాయర్లలో ఈ స్థాయిలో నీటిని నిలువ ఉంచడం వెనక గత చరిత్ర కూడా దాగి ఉంది.2014- 2019 సంవత్సరాలు కాలంలో 0- 18 కిలోమీటర్ లైనింగ్ పనులు చేపట్టడం



వల్లే ఇంత నీటిని రప్పించి నిల్వ ఉంచగలిగాము.ఐదువేల క్యూసెక్కుల నీటి కి డిజైన్ ఇచ్చినా కూడా 3,000 క్యూసెక్కుల నీటికే కాలువ తారుమారు అయ్యేది.. కాబట్టి తక్కువ నీరు వచ్చేది 30 టీఎంసీల నీటిని తెచ్చుకోగలిగామంటే గతంలో చేసిన పనులే ఇందుకు నిదర్శనంరికార్డు స్థాయిలో తెలుగు గంగ సబ్సిడరీ రిజర్వాయర్ 1,2 బ్రహ్మంసాగర్ లలో నీటిని నిల్వ ఉంచడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణా రెడ్డి,దువ్వూరు పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు మరియు తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ ఎన్ఎస్ఎస్ కమిటీ సభ్యులు




**పోడూరు, డిసెంబర్ 2,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల,పాలకొల్లు -ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో అడవి పాలెం గ్రామంలో స్పెషల్ క్యాంపు లో భాగంగా ఆరవ రోజు అడవి పాలెం గ్రామంలో మంగళవారం ఎంపీపీ స్కూల్, గాంధీనగర్ పరిసర ప్రాంతాలలో క్లీన్ అండ్ గ్రీన్ ఎన్ఎస్ఎస్ కమిటీ సభ్యులు మరియు వాలంటీర్లు చేపట్టారు. అనంతరం ప్లాంటేషన్ మరియు సైబర్ క్రైమ్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అడవి పాలెం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్ఎస్ఎస్ కమిటీ మెంబర్లు పి శ్రీనివాసరావు,సిహెచ్ రవికుమార్ ,ఇతర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంచాయితీరాజ్ శాఖ నుంచి ప్రత్యేక గ్రామ పంచాయతీ కొరకై రెవెన్యూ అధికారికి,ఎంపిడిఓ కి వినతి.





**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 2 ( ప్రజా జ్యోతి ) డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు కూటమి ప్రభుత్వంలో వచ్చిన పంచాయతీ రాజ్ శాఖ నుంచి వచ్చిన జీవో ను అనుసరించి కుందుర్పి మండల పరిధిలో ఉన్న ఎనుముల దొడ్డి పంచాయతీకి చెందిన గ్రామాలలో రుద్రంపల్లి మరియు గురవేపల్లి ఈ రెండు గ్రామాలను కలిపి రుద్రంపల్లి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కుందుర్పి మండలం ఎంపీడీవో కి మరియు కళ్యాణదుర్గం రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని రుద్రంపల్లి గ్రామ ప్రజలు మరియు గురువేపల్లి గ్రామ ప్రజలు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బి.గంగన్న,ఎంపీటీసీ మల్లికార్జున,రామాంజినేయులు, వెంకటేశులు,లింగప్ప,ఫీల్డ్ అసిస్టెంటు విరూపాక్షి, దురుగన్న,నాగరాజు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవం సదస్సు వాయిదా



**బద్వేల్ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేలు పట్టణంలో డిసెంబర్ 07వ తేదీన జరగవలసిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం సదస్సును అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడమైనదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు తెలియజేశారు. బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డులో ఉన్న మార్కెట్ యార్డులో సంఘం సభ్యులు సమావేశం జరిగింది అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి తేదీని తర్వాత ప్రకటిస్తామని తెలిపారు.ఈ సమవేశానికి పి బాలు గౌరవ సలహాదారులు,ఆహ్వానితులు పి రమణ, దివ్యాంగుల పోరాట సమితి బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు ప్రధా న కార్యదర్శి చింతకుంట రఫీ పట్టణ,ఉపాధ్యక్షులు ఖాదర్బాషా సహాయ ఉపాధ్యక్షులు కదిరుల్ల, కోశాధికారి మౌలాలి,సభ్యులు హుస్సేన్, లక్ష్మీ పాలెం గుర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.


## ఆపదలో అండ సీఎం సహాయ నిధి




**దువ్వూరు, నవంబర్ 02 ( ప్రజా జ్యోతి )** పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తోందని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు పట్టణంలోని క్యాంప్ ఆఫీస్ లో దువ్వూరు మండల కేంద్రానికి చెందిన గండ్లురు జకీయ పర్వీన్ కు 30,786 రూపాయలు సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే అందించారు.వీరికి సీఎం సహాయ నిధి కొరకు సహకరించిన దువ్వూరు తెదేపా నాయకుడు వెంకట సుబ్బయ్య నాయుడు కు ఎమ్మెల్యే అభినందించారు.

# టీడీపీ సభ్యత్వం కార్యకర్త కుటుంబానికి భరోసా

5 లక్షల రూపాయలు ప్రమాద భీమా చెక్కును ఇచ్చిన – ఎమ్మెల్యే పుట్టా



**దువ్వూరు, డిసెంబర్ 02 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలోని గుడిపాడు గ్రామానికి చెందిన మార్తాల గురివి రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. టీడీపీ పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తగా ఉన్న ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా చెక్కును మృతుని భార్య మార్తాల దేవికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వం తీసుకుని ప్రమాదవశాత్తు మృతిచెందిన కుటుంబాలకు తెదేపా పార్టీ ఎప్పుడు అండగా ఉండి భరోసా కల్పిస్తుందని, కార్యకర్త కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, దువ్వూరు పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, సొసైటీ చైర్మన్ పోలు మోహన్ రెడ్డి, కారపురెడ్డి సంజీవ రెడ్డి, పొలిమేర రవీంద్ర రెడ్డి మరియు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఇళ్ళు నిర్మాణాలకు దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 14 వరకు పొడిగింపు.

. మండల బీసీ సెల్ అధ్యక్షులు తురక వెంకటేశ్వర్లు .



**సీతారామపురం డిసెంబర్ 2(ప్రజా జ్యోతి న్యూస్) :** ఇల్లు లేని నిరుపేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని ఉదయగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు తురక వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించుకునే విధంగా చేయాలని ఉద్దేశంతోరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పిలుపు మేరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నాయకత్వంలో పేదలకు గూడు కల్పించడమే లక్ష్యంగా గృహ నిర్మాణాల కొరకు గ్రామంలో కూటమి నాయకులు భాగ్యస్వాములై ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రతి ఒక్కరూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు లబ్ధిదారులను గుర్తించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారిని సంప్రదించి ప్రతి లబ్ధిదారునికి ఇళ్లు మంజూరు కు కృషి చేయవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు మన మండలంలో ఉండే నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి లబ్ధిదారునికి ఇల్లు నిర్మించుకునేందుకు తమ వంతు కృషి చేయవలసిందిగా తెలియజేశారు.

## తోటి ఉద్యోగి భౌతికకాయానికి నివాళు లర్పించిన విద్యుత్ శాఖ అధికారులు.





**సీతారామపురం డిసెంబర్ 2(ప్రజా జ్యోతి న్యూస్) :** సీతారాంపురం మండలంలోని విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పబ్బులేటిపల్లి కి చెందిన మహిమలూరి వెంకటేష్ భౌతికకాయని మంగళవారం ఆ శాఖ అధికారులు సిబ్బందితో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు . ఈఈ భాను నాయక్ మాట్లాడుతూ...వెంకటేష్ విధి నిర్వహణలో నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేసిన సిబ్బందిలో ఒకరిగా నిలిచారని విధి నిర్వహణలో ఎప్పుడూ ముందు ఉండేవా డని, ఆయన మరణం విద్యుత్ శాఖకు తీరని లోటుగా పే ర్కొన్నారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ భాను నాయక్, డిఈ సుధీర్ చౌదరి, ఏఈ శ్రీహరి, జెఈ కిరణ్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో మాదక ద్రవ్యాల నిర్మూలనపై పటిష్ఠ చర్యలు: కలెక్టర్-ఎస్పీ



**గుంటూరు డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాల యంలో మంగళవారం జరిగిన జిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశంలో, మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించి విభాగాల సమన్వయంతో పటిష్ఠ చర్యలు చేప ట్టాలని కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఐఏఎస్ స్పష్టం చేశారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్, అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.వి. రమణమూర్తి తదితర అధికార్?లు హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యాసంస్థలు, హాస్టళ్లలో నిరంతర పర్యవేక్షణ అవసరమని, విద్యార్థుల్లో ప్రారంభ దశలోనే మత్తు పదార్థాల అలవాటును గుర్తించి కౌన్సిలింగ్, సైకాలజికల్ సపోర్ట్, డీ%-%అడిక్షన్ సేవలతో సహాయాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈగల్ ఈగల్ టీం ద్వారా అవగాహన కార్యక్రమాలు వేగవంతం చేసి వాటి నివేదికలు ప్రతి సమీక్షా సమావేశానికి సమర్పించాలని సూచించారు. అలాగే డ్రగ్ కంట్రోల్ శాఖ వైద్య, మత్తు మందుల విక్రయాలపై కఠిన తనిఖీలు జరపాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ నవంబర్ 1 నుండి 28 వరకు 12 కేసులు నమోదు చేసి 42 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. గంజాయి సహా వివిధ మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం టాస్క్ ఫోర్స్, పోలీస్ స్టేషన్లు, ఈగల్ టీమ్‌లతో సమన్వయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. సంకల్పం ం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం పేరుతో యువతలో విస్తృత ప్రచారం చేస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రూపొందించిన అవగాహన పోస్టర్లను కలెక్టర్ తమీమ్ అన్సారీయా, ఎస్పీ వకుల్ జిందల్ కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెత్త తరలించు వాహనాలకు ఇన్సురెన్సులు చేయించి కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించండి

## సిఐటియు ఆధ్వర్యంలో రవాణా శాఖ అధికారికి వినతి.



**బద్వేల్ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్) :** మంగళవారం నాడు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేలు పురపాలక సంఘం లో చెత్త తరలించు వాహనాలకు ఫిట్నెస్ పరీక్షలు, ఇన్సూరెన్సులు, చేయుటకు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు పి.చాంద్ బాషా మాట్లాడుతూ బద్వేలు పురపాలక సంఘ పరిధిలో నివసించు ప్రజలందరి ఆరోగ్యం కోసం సమాజంలో ఎవరు చేయలేని పనులను తమ ప్రాణాలను పణంగా పెట్టి అహర్నిశలు పట్టణంలో ప్రజలు విసర్జించిన మల, మూత్రాలను, వాడిపడేసిన చెత్తను, వ్యర్థాలను, చనిపోయిన జంతు కళేబారాలను పట్టణానికి దూరంగా తరలించడానికి మరియు మురుగు కాలువలను శుభ్రం చేయడానికి శ్రమిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులందరూ ఎక్కువ శాతం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నిరుపేదలని, కార్మికులందరూ చెత్త వాహనాలలో పట్టణంలో రద్దీ ఉన్న ప్రాంతాలలో ఇరుకుదారులలో ప్రతి నిత్యం తిరుగుతూ పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తుంటారని, చెత్త తరలించే వాహనాలకు బ్రేకులు, క్లచ్చులు సరిగా పనిచేయక, ఇంజన్, గేరు, లిఫ్ట ఆయిల్స్ సరైన మోతాదులో లేక, ఫిల్టర్స్ మార్పు చేయక, సెల్ఫ్ మోటార్స్ పనిచేయక, సిగ్నల్ లైట్లు, హెడ్లైట్లు లేక, టాపులు లేక, ట్రాలీలు తుప్పు పట్టిపోవడం మరియు వాహనాలకు ఇన్సూరెన్స్ లు లేక నిత్యం భయాందోళనతో ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కార్మికుల కుటుంబాల పరిస్థితి ఏమిటని, ఫిట్నెస్ పరీక్షల కోసం రవాణా శాఖ కార్యాలయానికి వాహనాలు వచ్చిన దాఖలాలు లేవని, నిరుపేద పారిశుద్ధ్య కార్మికుల సమస్యపై స్పందించి చెత్త తరలించు వాహనాలకు ఫిట్నెస్ పరీక్షలు, ఇన్సూరెన్స్ లు, పొల్యూషన్ సర్టిఫికెట్స్ తీసుకొనుటకు గాను శాఖపరమైన చర్యలు తీసుకోని కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించవల సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, ఉపాధ్యక్షులు పత్తూరు యువరాజు, సహాయ కార్యదర్శులు సోమేశుల నరసింహ, చాపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హిల్ట్ భూములపై బీఆర్ఎస్ పోరాటం



**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి భారత రాష్ట్ర సమితి సిద్ధమైంది. హైదరాబాద్ మహానగర పరిధిలో రూ. 5 లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీపేరుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దాన్ని అడ్డుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన 'నిజనిర్ధారణ బృందాలను' నియమించారు. దీనిలో భాగంగా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల విలువైన భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్.ఆర్.ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ కుంభకోణం నిజా నిజాన్ని ప్రజల ముందు ఉంచాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టేందుకు, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు డిసెంబర్ 3, 4 తేదీల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తాయి. ఈ పర్యటనలలో బీఆర్ఎస్ నాయకులు స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకుని, వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచాలని ప్లాన్ చేశారు. ఈ పర్యటనల్లో, పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేం చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాల డిమాండ్లు, ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును, ప్రభుత్వాలు అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టిన అంశాన్ని, వాటి అసలు ఉద్దేశాలను ఈ బృందాలు ప్రజలకు వివరించనున్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com